ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 23 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 32 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పద్మ అవార్డు గ్రహీతలకు అవార్డుల ప్రదానం..



● 2లో

# మోదీకి ఓటమి భయం

**అందుకే మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు**
**ఏం చేసినా.. వచ్చేది ఇండియా కూటమి సర్కారే**
**రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఓడిస్తే పథకాలు ఆగిపోతయ్**
**అక్కడ మోదీ, ఇక్కడ కేసీఆర్.. ఇద్దరూ తోడు దొంగలే**
**పదేళ్లు వారిని చూశారు.. ఇక కాంగ్రెస్‌ను దీవించండి**
**జీవన్‌రెడ్డిని గెలిపిస్తే కేంద్ర మంత్రిని చేసే బాధ్యత నాది**
**పసుపు బోర్డు ఏర్పాటు జీవోలో నిజామాబాద్ పేరేది?**
**బండిని, గుండును ప్రజలు నమ్మరు: సీఎం రేవంత్**
**ఆదిలాబాద్, నిజామాబాద్, మేడ్చల్‌లో కాంగ్రెస్ సభలు**



**ఆదిలాబాద్/మేడ్చల్/నిజామాబాద్, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్):** ప్రధాని మోదీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను గుంజుకొని ముస్లింలకు పంచుతారన్న మోదీ ఆరోపణలను ఆయన ఖండించారు. “ఇది సాధ్యమేనా.!? రాజ్యాంగం ప్రకారం ఎవరి ఆస్తులను ఎవరూ తీసుకునే హక్కు లేదు. దేశాన్ని మత ప్రాతిపదికన విభజించి రాజకీయ లబ్ధి పొందాలని మోదీ చూస్తున్నారు” అని విమర్శించారు. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలతోపాటు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోని అంతాయపల్లిలో సోమవారం నిర్వహించిన జనజాతర సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

మిగతా 2లో..

## కవితే కీలకం..

# బెయిలివ్వొద్దు

రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ వాదనలు
నేరానికి సంబంధించిన ఆధారాల్లేవు
బెయిల్ ఇవ్వండి: కవిత తరఫు న్యాయవాది
సీబీఐ కేసులో మే 2కు తీర్పు రిజర్వ్
ఈడీ కేసులో వాదనలు నేటికి వాయిదా
కవిత ఆధారాలను ధ్వంసం చేశారు: ఈడీ
ఆమెను టెర్రరిస్టుగా చూస్తున్నారు: సింఘ్వీ
నేటితో ముగియనున్న కస్టడీ

● 2లో



# తాగు నీటి సమస్యలపై సీఎస్ సమీక్ష..

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్)** రానున్న రోజుల్లో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రమంతా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందుజాగ్రత్త చర్యలకు పూనుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో జల వనరుల్లో నీటి నిల్వలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, అందుబాటులో ఉన్న నిల్వలు, అవసరాలకు మధ్య తేడాలను గుర్తించి జిల్లాల వారీగా ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సూచించారు. వచ్చే నెల రోజుల పాటు రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నీటి సరఫరాలో అంతరాయాలు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు.
ఈ అంశంపై సోమవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్, నీటిపారుదల, పంచాయితీ రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ,

మిగతా 2లో..



## మీ ఇళ్లు, నగలు.. అన్నీ

# లాక్కుంటుంది!

**ఆదాయం, ఆస్తులపై కాంగ్రెస్ సర్వే చేస్తుంది**
**ఊళ్లో ఇల్లు, నగరంలో ఫ్లాట్ ఉంటే.. ఒక దాన్ని స్వాధీనం చేసుకుంటారు**
**ఇది మావోయిస్టు, కమ్యూనిస్టు ధోరణి**
**కాంగ్రెస్, ఇండి కూటమి ఈ పద్ధతిని భారత్‌లో అమలు చేయాలని చూస్తున్నాయి**
**యూపీ ఎన్నికల ప్రచారంలో మోదీ విమర్శలు**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారంలో ఆయన.. కాంగ్రెస్ వస్తే ప్రజల సంపదను లూటీ చేసి, మైనారిటీలకు పంచుతుందని ఆరోపించిన

మిగతా 2లో..



## ప్రజాస్వామ్యాన్ని, కాపాడేందుకు ఈ ఎన్నికలు

# ఎంతో కీలకం

## కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి వివరిస్తా: ఖర్గే



చెన్నపట్న(కర్ణాటక), ఏప్రిల్ 22: రాజ్యాంగాన్ని మార్చడానికి లోక్‌సభలో ఎన్డీయేకు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధించడమే మోదీ లక్ష్యమని, అందుకే 400 సీట్లు గెలవాలని కోరుకుంటున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ ఎన్నికలు ఎంతో కీలకమని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ముస్లింలీగ్ ముద్రను కలిగి ఉందంటూ ప్రధాని చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి కల్పిస్తామనడం, నారీ న్యాయ్, రైతులకు ఎమ్మెస్పీని చట్టబద్ధం చేయడం... ఇవన్నీ ముస్లిం లీగ్ కిందకు వస్తాయా అని

మిగతా 2లో..

## 40 మంది జీహెచ్ఎంసీ ఉద్యోగులపై

# ఎన్నికల సంఘం కొరడా

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్)** ఎన్నికల విధులకు హాజరుకాకండా నిర్లక్ష్యం వహిస్తున్న జీహెచ్ఎంసీ ఉద్యోగులపై ఎన్నికల కమిషన్ కొరడా ఝులిపించింది. ఎన్నికల విధులకు హాజరు కావాలని పలుమార్లు అదేశించినప్పటికి జీహెచ్ఎంసీ పరిధిలో వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. 40 మంది ఉద్యోగులపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో జీహెచ్ఎంసీ అడిషనల్ ఎలక్షన్ కమిషనర్ మంగతాయారు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు 40 మంది ఉద్యోగుల పై సెక్షన్ 134 కింద కేసు నమోదు చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభతో పాటు- కంటోన్మెంట్ ఉప ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీగా ఏర్పాట్లు- చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ ఈ సందర్భంగా వెల్లడించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై చర్చించామని తెలిపారు.




# కంటైనర్ కిందికి దూసుకెళ్లిన కారు

## ప్రమాదంలో దంపతుల మృతి



మునగాల, ఏప్రిల్ 22: రోడ్డుపై నిలిచి ఉన్న కంటైనర్ కిందికి కారు దూసుకెళ్లిన ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం ముకుందాపురం సమీపంలో హెచ్‌పీ పెట్రోబంక్ ఎదుట సోమవారం చోటుచేసుకున్నది. ఖమ్మం జిల్లా వైరా మండలం సోమవరం గ్రామానికి చెందిన సామినేని నవీన్‌రాజ్ (29), భార్గవి (26) దంపతులు. నవీన్‌రాజ్ కృష్ణాజిల్లా గూడవల్లిలోని శ్రీచైతన్య కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తుండగా భార్గవి

మిగతా 2లో..

# కవితే కీలకం..
# బెయిలివ్వొద్దు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్):
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కల్వకుంట్ల కవితది కీలక పాత్ర అని రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ బలమైన వాదనలను వినిపించింది. సీబీఐ తరఫు న్యాయవాది వాదనలను వినిపిస్తూ.. కవితకు బెయిల్ ఇస్తే.. ఆమె విడుదలయ్యాక సాక్షులను ప్రభావితం చేస్తారని వివరించారు. ఆమెకు బెయిల్ ఇవ్వొద్దని కోరారు. తనపై ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలంటూ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే..! ఈ పిటిషన్లపై ప్రత్యేక న్యాయమూర్తి కావేరి భవేజా సోమవారం వేర్వేరుగా విచారణ చేపట్టారు. ఉదయం సీబీఐ కేసుకు సంబంధించిన బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. సీబీఐ తరఫున పంకజ్‌గుప్తా, కవిత తరఫున విక్రమ్ చౌదరి వాదనలను వినిపించారు. "ఈ కేసులో ఇప్పటి వరకు ఎటువంటి ఆధారాలు లేవు. కేవలం కొందరి వాంగ్మూలాల ఆధారంగానే కేసు నడుస్తోంది. ఆధారాల్లేకుండానే కవితను అరెస్టు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో ఉండగానే, అవసరమేమీ లేకపోయినా సీబీఐ ఎలా అరెస్టు చేస్తుంది? దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. కవిత బీఆర్ఎస్ పార్టీకి స్టార్ కాంపెయినర్‌గా ఉన్నారు. చిదంబరం కేసులో తీర్పు కవిత విషయంలోనూ వర్తిస్తుంది. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసులకు అరెస్టు అవసరం లేదు. పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం కవిత మహిళగా బెయిల్‌కు అర్హురాలు. సరైనా ఆధారాల్లేని ఈ కేసులో కవితకు బెయిల్ మంజూరు చేయండి" అని విక్రమ్ చౌదరి కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న కోర్టు.. తీర్పును మే 2వ తేదీకి రిజర్వ్ చేశారు.

ఈడీ కేసులో..

మనీలాండరింగ్ కేసులో బెయిల్ పిటిషన్‌కు సంబంధించి మధ్యాహ్నం విచారణ జరిగింది. ఈడీ తరఫున న్యాయవాది జోహెబ్ హుస్సేన్, కవిత తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలను వినిపించారు. ఢిల్లీ మద్యం కేసుతో కవితకు ఎటువంటి సంబంధం లేదని, కేవలం రాజకీయ దురుద్దేశంతోనే కవితను కేసులో ఇరికించాలని చూస్తున్నారని సింఘ్వీ వాదించారు. "ఈ కేసులో తొలుత అనుమానితురాలిగా కూడా లేని కవితను, ఉద్దేశ పూర్వకంగా నిందితురాలిగా చేర్చారు. దాదాపు 5, 6 గంటలు విచారణకు హాజరైనా.. ఆమెను ఒక టెర్రరిస్టు, కరుడుగట్టిన నేరస్థులను ట్రీట్ చేసినట్టు దర్యాప్తు సంస్థలు వ్యవహరిస్తున్నాయి. విజయ్ నాయర్ సోషల్ మీడియా కో-ఆర్డినేట్ చేస్తారనే.. ఆయనతో కవిత భేటీ అయ్యారు. మద్యం కేసులో కవితను ఇరికించిన తీరు అనేక సందేహాలకు తావిస్తోంది. ఈ కేసులో బుచ్చి బాబు నాలుగు స్టేట్‌మెంట్లు ఇచ్చారు. వెంటనే ఆయనకు బెయిల్ వచ్చింది. అదే తరహాలో స్టేట్‌మెంట్ ఇచ్చిన మరో వ్యక్తి మాగుంట రాఘవకు కూడా బెయిల్ దొరికింది. ఆ తర్వాత మాగుంట రాఘవ తండ్రి శ్రీనివాసులుకు ఎన్డీయే అభ్యర్థిగా అవకాశం కల్పించారు. శరత్‌రెడ్డి అప్రూవర్‌గా మారిన తర్వాత బెయిల్ ఇచ్చారు. ఆయన బీజేపీకి పెద్ద ఎత్తున ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చారని ఎస్బీఐ నివేదికతో బహిర్గతమైంది. వీళ్ల స్టేట్‌మెంట్ ఆధారంగా కవితను ఈ కేసులో ఇరికించారు. అయినా.. కవిత విచారణకు అన్నివిధా లా సహరిస్తున్నా.. అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది?" సంఘ్వీ కోర్టుకు వివరించారు. ఈడీ ఆరోపిస్తున్నట్లు కవిత ఎలాంటి ఆధారాలను ధ్వంసం చేయలేదని పేర్కొన్నారు. "ఆమె వాడిన ఫోన్లను తన సిబ్బం దికి ఇచ్చారు. అలాంటి ఫోన్లను వాడేవా రెవరైనా ఫార్మట్ చేస్తారు. ఈడీ అడిగిన వెంటనే.. తన వద్ద పనిచేసే వారి నుంచి ఆ ఫోన్లను తీసుకుని, దర్యాప్తు అధికా రులకు అందజేశారు" అని ఆయన పేర్కొ న్నారు. ఈడీ తరఫు న్యాయవాది జోహెబ్ హుస్సేన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కవిత విచారణకు సహకరించడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. "ఈ కేసులో కవితది కీలక పాత్ర. ఉద్దేశ పూర్వకంగానే 10 ఫోన్ల లో సమాచారాన్ని డిలీట్ చేశారు. సాక్ష్యా లను ధ్వంసం చేశారు" అని కోర్టుకు చెప్పా రు. న్యాయమూర్తి కల్పించుకుంటూ.. "సాక్ష్యాలను ధ్వంసం చేశారా? లేదా? అనేది మాత్రమే చెప్పండి. 10 ఫోన్లను ఈడీకి ఇచ్చేముందే ఫార్మట్ చేశారా? లేదా?" అని ప్రశ్నిం చారు. దానికి జోహెబ్ హుస్సేన్ స్పందిస్తూ.. ఫోన్లను వేరే వారికి ఇచ్చానని, అందుకే వారు ఫార్మాట్ చేశారని కవిత స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు చెప్పారు. 2023లోనే తాము కేస్ ఫైల్‌లో ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నట్లు గుర్తుచేశారు. దీనిపై సింఘ్వీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. రిజాయిండర్‌లో ఈ అంశంపై స్పష్టమైన వివరాలను కోర్టుకు సమర్పిస్తామని చెప్పారు. తదుపరి వాదనలను కొనసా గించడానికి కొంత సమయం కావాలని కోరారు. సమయం తక్కువగా ఉన్నం దున విచారణను మంగళ వారం కొనసాగిస్తామని న్యాయమూర్తి తెలిపారు. కాగా.. తన కుమారుడికి పరీక్షలున్నందున బెయిల్ ఇవ్వాలంటూ కవిత గతంలో పిటిషన్ వేయడగా.. కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే..! దాంతో ఈడీ కేసులో బెయిల్ కోసం గత నెల 25న.. సీబీఐ కేసులో బెయిల్ కోసం ఈ నెల 15న పిటిషన్లు వేశారు. ఆరోగ్య సమస్యలను కారణంగా చూపారు. మరోవైపు కవితకు విధించిన సీబీఐ కస్టడీ మంగళవారంతో పూర్తికానుంది. దాంతో ఆమెను తిరిగి కోర్టులో హాజరుపరుస్తారు.

# తాగు నీటి సమస్యలపై సీఎస్ సమీక్ష..

రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని ముందుగా అంచనా వేస్తేనే సమస్యలు తలెత్తకుండా చూడగలమని అన్నారు.
సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజధాని నగరంలో నీటి పరిస్థితిని ప్రస్తావిస్తూ సంబంధిత సీజీఎంలు ముందస్తు అనుమతితో మాత్రమే నిర్వహణ పనులు చేపట్టాలని, ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. సీజీఎంలు ప్రతిరోజూ తమ పరిధిలోని మేనేజర్‌లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి నీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు.
అదే విధంగా మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులు కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. నాగార్జునసాగర్ నుంచి నీటి పంపింగ్ ఇప్పటికే ప్రారంభమైందని, మే నెలాఖరు వరకు రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి లోటు ఉండదని అధికారులు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సీఎస్ అధికారులను హెచ్చరించారు.
సీడీఎంఏ డైరెక్టర్ దివ్య మాట్లాడుతూ, మంచినీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నామని, లీకేజీలు ఏవైనా ఉంటే వెంటనే సరిచేస్తున్నామని, ప్రతి మున్సిపాలిటీలో హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేశామని, నీటి సరఫరాలో చిన్న అంతరాయం ఏర్పడినా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.
ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, పంచాయత్ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఎండీ హెచ్ఎండబ్ల్యూఎస్బీ సుదర్శన్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంటైనర్ కిందికి దూసుకెళ్లిన కారు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ విజయవాడలో నివాసముంటున్నారు. ఈ నెల 20 భార్గవి పుట్టినరోజు వేడుకలు జరుపుకునేందుకు.. హైదరాబాద్‌లో ఉంటున్న నవీన్‌రాజ్ తల్లిదండ్రుల దగ్గరికి కారులో వచ్చారు. శనివారం పుట్టినరోజు వేడుకను బంధువుల మధ్య ఆనందంగా జరుపుకొన్నారు.

సోమవారం ఉదయం కారులో హైదరాబాద్ నుంచి విజయవాడకు బయల్దేరారు. మార్గమధ్యంలో ముకుందాపురం వద్ద కారు అదుపుతప్పి రోడ్డు పక్కన నిలిపి ఉంచిన కంటైనర్ కిందికి దూసుకెళ్లింది. దాంతో దంపతులిద్దరూ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు రెండు జేసీబీలు, క్రేన్, ట్రాక్టర్ సాయంతో కంటైనర్ కింద ఇరుక్కున్న కారును బయటికి తీశారు. కారులో ఉన్న నవీన్‌రాజ్, భార్గవి మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రమాద ఘటన పెట్రోల్‌బంక్ సీసీ కెమెరాలో నమోదైంది. బంక్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అంజిరెడ్డి తెలిపారు. సీఐ రామకృష్ణారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

# మోదీకి ఓటమి భయం

మతాల ఆధారంగా ఎవరి నమ్మకాలు వారికి ఉంటాయని, దేవుడు గుడిలో ఉండాలని, భక్తి గుండెల్లో ఉండాలని అభిప్రాయపడ్డారు. రాముడు బీజేపీ వాళ్లకే కాదు.. తమకూ దేవుడేనని, ఇతర దేవుళ్లను కూడా తాము ఆరాధిస్తామని తెలిపారు. నేను హిందువునైనందుకు గర్విస్తానని, అదే సమయంలో ఇతర మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. మతసామరస్యాన్ని కాపాడే కాంగ్రెసను గెలిపించాలని పిలుపునిచ్చారు. "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఢిల్లీలో మోదీ, గల్లీలో కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. సీఎంగా కేసీఆర్, పీఎంగా మోదీ పదేళ్ల పాటు ఉండి.. ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదు. వంద రోజుల్లోనే ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన మా ప్రభుత్వాన్ని మాత్రం పడగొట్టాలంటున్నారు. మరి పదేళ్లు అధికారంలో ఉన్నోళ్లను నడి బజార్‌లో ఉరి తీయాల్నా.. వంద మీటర్ల గోతి తీసి పాతి పెట్టాల్నా మీరే నిర్ణయించాలి.. అయినా, మా ప్రభుత్వాన్ని ఎందుకు కూలగొట్టాలి? మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినందుకా? లేక రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచినందుకా? 40లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండ్ ఇస్తున్నందుకా? ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నందుకా?" అని ప్రశ్నించారు. తమ పథకాలను చూసి మోదీ, కేసీఆర్ కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. వంద రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చిన తమ సర్కారును పడగొడితే నిరుద్యోగులు చూస్తూ ఊరుకుంటారా!? అని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజాపాలన మొదలైందని, ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదింటిని అమలు చేశామని గుర్తు చేశారు. బాసర సరస్వతీ దేవి సాక్షిగా.. వచ్చే పంద్రాగస్టులోగా 2లక్షల రుణమాఫీ చేసే బాధ్యత తనదని అన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొంటామని, క్వింటాల్‌కు రూ.500బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. వారు కోరుకుంటున్నట్లు రాష్ట్రంలో కాంగ్రెసను ఓడగొడితే పథకాలన్నీ ఆగిపోయే ప్రమాదం ఉందని అన్నారు.

వరి వేస్తే ఉరేనన్న చరిత్ర కేసీఆర్‌ది..

వరి వేస్తే ఉరే అని చెప్పిన చరిత్ర కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందుకే ఆయనను శాసనసభ ఎన్నికల్లో రాజకీయంగా ప్రజలు గోతి తీసి పాతిపెట్టారన్నారు. నిజామాబాద్ రైతులను మోసం చేస్తే శాశ్వతంగా రాజకీయ సమాధి చేస్తారని ఇక్కడి రైతులు నిరూపించారన్నారు. చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తానని చెప్పి మాట తప్పిన కవితను 2019 ఎన్నికల్లో రాజకీయ సమాధి చేశారని గుర్తు చేశారు. ఇక, ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకువస్తానని హామీ ఇచ్చి గెలిచిన అర్వింద్.. ఆ తర్వాత పట్టించుకోలేదన్నారు. గత అక్టోబరులో పసుపు బోర్డుపై మోదీ ప్రకటన చేశారే కానీ, ఆ జీవోలో ఎక్కడ పెడతారో స్పష్టం చేయలేదన్నారు. స్పైసెస్ బోర్డును పసుపు బోర్డు అని నమ్మించే ప్రయత్నం చేస్తున్న అర్వింద్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. బండిని, గుండును ఇక్కడి ప్రజలు నమ్మబోరని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు సెప్టెంబర్ 17లోగా మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఆదిలాబాద్‌కు వర్సిటీ మంజూరు చేస్తా

ఎవరెన్ని కుట్రలు చేసినా దేశంలో వచ్చేది ఇండియా కూటమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపిస్తే పార్టీ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని ఒప్పించి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి పదవి ఇప్పించే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టును నిర్మిస్తామని, కేసీఆర్ హయాంలో తొలగించిన అంబేద్కర్ పేరునే మళ్లీ ప్రాజెక్టుకు పెడతామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీని మంజూరు చేస్తామన్నారు. మోదీ, కేడీ కలిసి సీసీఐ సిమెంట్ పరిశ్రమను మూసేశారని, ఆ ఫ్యాక్టరీని తెరిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కుప్టి ప్రాజెక్టును పూర్తి చేసి, బోథ్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. కడెం ప్రాజెక్టుకు మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. బీసీలకు దామాష ప్రకారం నిధులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, ట్రిపుల్ ఐటీ, ఐటీఐఆర్ కారిడార్ వంటివి ఇవ్వకుండా మోసం చేసిన మోదీ.. సంకుచిత స్వభావంతో నిధులన్నీ గుజరాత్‌కే తరలిస్తున్నారని విమర్శించారు. మోదీకి ఓటేసినా, కేసీఆర్‌కు ఓటేసినా ఒక్కటేనని, వారిద్దరూ తోడుదొంగలని విమర్శించారు. తోడు దొంగల్లో ఒకరిని డిసెంబరు 7న బండకేసి కొట్టారని, రెండో దొంగను వచ్చే నెలలో గోడకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ బరిలో ఉన్న ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు.

మల్కాజిగిరి ప్రజలను మరిచిపోను

కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. మల్కాజిగిరి ప్రజలు తనను అక్కున చేర్చుకున్నారని, వారిని ఎప్పటికీ మరచిపోనని రేవంత్ అన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో మల్కాజ్‌గిరి పరిధిలోని సమస్యలపై పోరాడనన్నారు. కానీ, బీఆర్ఎస్ పెద్దలు కుట్ర చేసి అభివృద్ధికి అడ్డుపడ్డారని ఆరోపించారు. ఇక్కడ సునీతారెడ్డిని గెలిపించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. టీఆర్ఎసతో బీజేపీకి రహస్య ఒప్పందం ఉన్నందునే కేసీఆర్ అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై ఈటల మాట్లాడడం లేదని విమర్శించారు. మోదీ ఇచ్చిన హామీలపై బహిరంగ చర్చకు సిద్ధమా..? ఈటల సిద్ధమైతే మైనంపల్లిని పంపిస్తానని సవాల్ విసిరారు. కోకాపేట్‌లా మల్కాజ్‌గిరిని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

నామినేషన్లకు హాజరు కాని రేవంత్‌రెడ్డి

ఆదిలాబాద్, నిజామాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు కార్యక్రమాలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కాలేదు. ఆదిలాబాద్‌లో ఆత్రం సుగుణ నామినేషన్‌కు సీఎం హాజరు కావాల్సి ఉన్నా.. పర్యటన రెండు గంటల పాటు ఆలస్యం కావడంతో బహిరంగ సభలో పాల్గొని వెనుదిరిగారు. దీంతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు తదితరులతో కలిసి ఆత్రం సుగుణ నామినేషన్‌ను దాఖలు చేశారు. నిజామాబాద్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డితో కలిసి రేవంత్‌రెడ్డి వెళ్లినా.. సమయం మించిపోవడంతో జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద నుంచీ వెనుదిరిగి వచ్చి జనజాతర సభలో పాల్గొన్నారు. కాగా, జీవన్‌రెడ్డి.. మంగళవారం నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

నేడు 2 జిల్లాల్లో సీఎం పర్యటన

ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం పర్యటించనున్నారు. నారాయణపేట జిల్లా మద్దూర్‌లో ఉదయం 11 గంటలకు జరిగే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్నారు. ఆ తర్వాత తిమ్మారెడ్డిపల్లిలో బావోజీ బ్రహ్మోత్సవాలకు హాజరవుతారు. కాగా, నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లిలో జనజాతర సభ నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మల్లు రవి నామినేషన్ కార్యక్రమానికి సీఎం హాజరుకానున్నారు.

అనుమతి లేకుండా డ్రోన్ ఎగరవేసిన ముగ్గురిపై కేసు

మూడుచింతలపల్లి: సీఎం సభ సందర్భంగా అనుమతులు లేకుండా డ్రోన్‌ను ఎగురవేసిన ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా తూంకుంట మునిసిపాలిటీ అంతాయిపల్లిలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సభ జరుగుతుండగా కొందరు డ్రోన్‌ను ఎగురవేశారు. దీన్ని గమనించిన పోలీసులు వెంటనే అప్రమత్తమై, డ్రోన్‌ను ఆపరేట్ చేస్తున్న ఎండీ ఇద్రీస్, గణేషరెడ్డి, అక్షయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనుమతిలేకుండా డ్రోన్ కెమెరాను వాడటంతోపాటు డ్రోన్‌వల్ల వీఐపీకి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందు వల్ల వారిపై కేసు నమోదు చేశారు.

## ప్రజాస్వామ్యాన్ని, కాపాడేందుకు ఈ ఎన్నికలు
# ఎంతో కీలకం

ఖర్గే ప్రశ్నించారు. నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ప్రధానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోపై బహిరంగ చర్చకు సిద్ధమని ఖర్గే ప్రకటించారు. ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరారు. మోదీ అనవసరంగా గాంధీల కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారని, 1989 నుంచి నేటివరకూ ఆ కుటుంబానికి చెందిన వారెవరూ ప్రధానమంత్రిగా లేదా మంత్రిగా, ముఖ్యమంత్రిగా లేరని చెప్పారు.

మోదీపై చర్యలు తీసుకోండి: కాంగ్రెస్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు పంచిపెడుతుందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై ఆ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. మతం పేరుతో మోదీ ఓట్లు అడిగారని, కాంగ్రెస్ పార్టీపై అబద్ధపు ఆరోపణలు చేశారని, పార్టీ నేతలను అవమానించారని, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని అందులో పేర్కొంది. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. అభిషేక్ సింఘ్వీ నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు సోమవారం ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదును సమర్పించారు. మోదీ వ్యాఖ్యలపై స్పందించడానికి ఈసీ నిరాకరించింది. ఇదిలా ఉండగా, రాజస్థాన్‌లో ముస్లింలపై నేరుగా దాడికి దిగారని, మోదీపై వెంటనే చర్యలు తీసుకోవాలని 2,209 మంది పౌరులు ఎన్నికల సంఘానికి సంయుక్తంగా లేఖ రాశారు.

# పద్మ అవార్డు గ్రహీతలకు అవార్డుల ప్రదానం..

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డు గ్రహీతలకు పురస్కారాలను అందించారు. సోమవారం (ఏప్రిల్ 22) సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమం రాష్ట్రపతి భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు దేశంలోనే రెండో అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మవిభూషణ్ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. వెంకయ్యనాయుడు, చిరంజీవిలతో పాటు సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ (మరణానంతరం), ప్రముఖ నటి వైజయంతీమాల, సుప్రసిద్ధ నాట్య కళాకారిణి పద్మ సుబ్రహ్మణ్యం పద్మవిభూషణ్ కు ఎంపికయ్యారు. ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మ పురస్కారాలు అందుకున్న వారిలో బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి (పద్మ భూషణ్), ప్రముఖ గాయని ఉషా ఉతుప్ (పద్మ భూషణ్), ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ రామ్ నాయక్ (పద్మ భూషణ్), ప్రముఖ పారిశ్రామికవేత్త సీతారామ్ జిందాల్ (పద్మ భూషణ్) తదితరులు ఉన్నారు. దాదాపు 67 మంది ప్రముఖులకు నేడు (ఏప్రిల్ 22) అవార్డులు అందజేయగా%ొ% మిగిలిన అవార్డులను వచ్చే వారం ప్రదానం చేసే అవకాశం ఉంది. రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జై శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈసారి కేంద్రం ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మ శ్రీ పురస్కారాలు ప్రకటించింది.

## మీ ఇళ్లు, నగలు.. అన్నీ
# లాక్కుంటుంది!

సంగతి తెలిసిందే. ఆ వ్యాఖ్యలు వివాదాస్పదమైనప్పటికీ మోదీ తగ్గలేదు. విమర్శల దాడిని మరింత పెంచారు. సోమవారం ప్రధాని ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. ఇండి కూటమి నేతలు భవిష్యత్తుపై ఆశలు వదులుకున్నారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజల్ని హెచ్చరించారు. కాంగ్రెస్, ఇండి కూటమి ప్రజల ఆదాయం, సంపదపై కన్నేశాయని ఆరోపించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే.. ఎవరు ఎంత సంపాదిస్తున్నారు? ఎన్ని ఆస్తులు ఉన్నాయి? ఎన్ని ఇళ్లు ఉన్నాయి? అనే దానిపై విచారణ జరిపిస్తామని ఆ పార్టీ యువరాజు చెప్పారు. అలాగే ప్రజలు సంపదపై ప్రభుత్వ నియంత్రణ ఉంటుందని, వారి ఆస్తులను అందరికీ పంచుతామనీ మేనిఫెస్టోలో చెప్పారు" అంటూ రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇక 'మంగళసూత్రం' వ్యాఖ్యలను మోదీ మళ్లీ చేశారు. కాంగ్రెస్ పార్టీ చట్టాలను మార్చి మహిళల ఆభరణాలనూ తీసేసుకోవాలని చూస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు సర్వే చేసి..

ఉద్యోగస్థులు ఎంత మొత్తంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేశారు?, వారికి ఎన్ని వాహనాలు ఉన్నాయి?, ఎంత భూమి ఉంది? అనే వివరాలను సేకరించి ప్రజల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని మోదీ పేర్కొన్నారు. ఊళ్లో పురాతన ఇల్లు ఉండి, నగరంలో ఫ్లాట్ కొనుక్కుంటే.. వాటిలో ఏదో ఒక ఇంటిని కాంగ్రెస్ లాగేసుకుంటుందని చెప్పారు. ఒక ఇల్లు ఉన్నది కాబట్టి మరొకటి అవసరం లేదని చెబుతుందన్నారు. ఇది మావోయిస్టు, కమ్యూనిస్టు ఆలోచనా ధోరణి అని.. ఇలాంటి వాళ్లు చాలా దేశాలను నాశనం చేశారని చెప్పారు. కాంగ్రెస్, ఇండి కూటమి ఈ విధానాన్ని భారత్‌లో అమలు చేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. "కూటమి నేతలు మోదీ ఎందుకు అభివృద్ధి చెందిన భారత్ అని మాట్లాడుతున్నాడు? ఎందుకు భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా మారుస్తానని చెబుతున్నాడు? అనే ప్రశ్నిస్తున్నారు. ఈ నేతలు అధికారంలోకి రావడం కోసం, కుటుంబాల లబ్ధి కోసం తప్ప ప్రజల కోసం చేసిందేమీ లేదు" అని మోదీ మండిపడ్డారు.

దేశ సంపదపై హక్కు వారికే.. మైనారిటీలకు కాదు: అమిత్ షా

దేశంలోని వనరులపై తొలి హక్కు మైనారిటీలకే చెందుతుందని కాంగ్రెస్ నమ్ముతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. కానీ, దేశ వనరులపై పేదలు, ఆదివాసీలు, దళితులు, వెనకబడినవర్గా ల వారికే హక్కు ఉంటుందని బీజేపీ విశ్వసిస్తోందని చెప్పారు. ఛత్తీసగఢ్ ప్రచారంలో షా మాట్లాడారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పట్ల ప్రధాని చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై అమిత్ షా స్పందిస్తూ.. "నేను కాంగ్రెస్ నేతలను అడుగున్నా.. వారి మేనిఫెస్టోలో సర్వే చేస్తామని చెప్పారా? లేదా? దీనిపై రాహుల్ బాబా స్పష్టతనివ్వాలి. 2006లో ప్రధాని మన్మోహన్ దేశ వనరులపై తొలి హక్కు ఆదివాసీలు, దళితులది కాదని.. మైనారిటీలదేనని చెప్పారు. కానీ, ఆ హక్కు పేదలు, దళితులు, ఆదివాసీలు, బీసీలదే. కాంగ్రెస్ కళ్లన్నీ మఠాలు, మందిరాలు, ప్రజల ఆస్తులపై ఉన్నాయి. ఆ సొమ్మంతా ఎక్కడికి పంపుతారు?" అని ప్రశ్నించారు.

# ఏనుగుల మంద సంచారంపై అప్రమత్తం

## మహారాష్ట్ర సరిహద్దులో ఉన్నట్టు సమాచారం
## మందను ఎదుర్కొనేందుకు సిద్ధం
## అటవీ సంరక్షణాధికారి, పీసీసీఎఫ్ డోబ్రియాల్

హైదరాబాద్, ఏప్రిల్ 22 : తాజాగా తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఏనుగుల మంద సంచరిస్తుందన్న సమాచారంతో రాష్ట్ర అటవీ శాఖ అప్రమత్తమైంది. ఏనుగుల మంద వస్తే ఆ సంక్షోభాన్ని ఎలా ఎదురోవాలన్న అంశంపై సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దూలపల్లి అటవీ అకాడమీలో ప్రత్యేకంగా అటవీశాఖ వర్క్‌షాప్ నిర్వహించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అటవీ ముఖ్య అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో అటవీశాఖ సంరక్షణ ప్రధానాధికారి, పీసీసీఎఫ్ ఆర్ఎం డొబ్రియాల్ పాల్గొన్నారు. ఇటీవలే మహారాష్ట్రలో సంచరిస్తున్న ఏనుగుల మంద నుంచి ఓ ఏనుగు తప్పిపోయి రాష్ట్రంలోకి ప్రవేశించిందని, అటవీశాఖ అధికారులు ఎంతో శ్రమించి దానిని తిరిగి మహారాష్ట్ర అడవుల్లోకి పంపించినట్టు ఆర్ఎం డొబ్రియాల్ ఈ సందర్భంగా చెప్పారు.
ఏనుగుల మంద తిరిగి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే జరిగే సంక్షోభం గురించి వర్‌షాప్‌లో చర్చించారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని పీసీసీఎఫ్ జిల్లా అధికారులకు సూచించారు. ఛత్తీస్‌గడ్‌కు చెందిన రిటైర్డ్ సీసీఫ్ పీవీ నరసింహారావు ఏనుగుల మందను ఎదురోవడానికి ఆ రాష్ట్రంలో వారు ఉపయోగించిన వివిధ పద్ధతులను అధికారులకు ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. వరల్డ్ వైల్డ్ ఫండ్ ఇండియా (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) బోర్డు చైర్మన్ అనిల్ వీ ఏపూర్ తన అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) ఎంసీ ఫర్గెయిన్, పీసీసీఎఫ్ (ప్రొటెక్షన్-విజిలెన్స్) డైరెక్టర్ ఈలుసింగ్ మేరు, పీసీసీఎఫ్ (కంపా) డాక్టర్ సువర్ణ, అడిషనల్ పీసీసీఎఫ్ సునీతా భాగవత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.




# కోమట్లగూడెం గ్రామ సమస్యలు, పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్

**శానిటైజేషన్. వీధి దీపాలులిమురికి కాలువాలులి మంచినీటి సమస్య విపరీతంగా ఉంది**

**గ్రామ అభివృద్ధి కి ఆటంకం కలిగించోద్దు**

**తక్షణమే గ్రామ సమస్యలు పరిష్కరించాలి**







**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 22(అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో గత కొంత కాలం క్రితం సర్పంచుల పదవి కాలం ముగియడంతో అన్ని గ్రామపంచాయతీల లో ప్రత్యేక అధికారులను నియమించారు అనాటి నుండి స్పెషల్ ఆఫీసర్ గా భాధ్యతలు స్వీకరించి న అధికారులకు గ్రామ పంచాయతీ కి సంబంధించిన నిధులన్నిటికి మరియు గ్రామ అభివృద్ధికి సంబంధించిన పూర్తి బాధ్యత గ్రామ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్లదేనని ఉన్నత అధికారులు స్పష్టం చేశారు ఇదిలా ఉండగా మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పరిధిలో ఏజెన్సీ గ్రామ మైన కోమట్లగూడెం గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా గంగారం డిప్యూటీ తహశీల్దార్ పద్మావతి బాధ్యతలు స్వీకరించారు అనాటి నుండి నేటి వరకు కోమట్లగూడెం గ్రామ పంచాయతీ నీ కనీసం ఇంత వరకు సందర్శించలేదని గ్రామ పరిధిలో శానిటైజెషన్ చేయడం లేదని వీధి దీపాలు వెలగడంలేదని తాగునీరు విపరీతంగా ఉందని ఇలాంటి సమస్యలు అనేకంగా ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని మా గ్రామ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలిగించోద్దని మీకు మా గ్రామ పంచాయతీ కి రావడం వీలు కాకుంటే మా గ్రామ సెక్రటరీ కి చెప్పి మా సమస్యలను పరిష్కరించాలని సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపు ల్లో గ్రామ స్తులు పెడుతున్నారు అలాగే గత వారం క్రితం కూడా వీధి దీపాల నిధులకు సంబంధించిన గ్రామస్తులు తెలిపారు ప్రత్యేక అధికారి డిప్యూటీ తహశీల్దార్ పద్మావతి కావడం తో గ్రామ సెక్రటరీ అనేక ఇబ్బందులు పెడుతున్నారని మాకు స్పష్టం గా అర్థం అవుతుందని గ్రామ ప్రజలు కోరారు దయచేసి మా గ్రామ అభివృద్ధికి సహకరించి మా సూచనల మేరకు తీర్మానాలు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి ఇకనైనా మా గ్రామ స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తహశీల్దార్ పద్మావతి కోమట్లగూడెం గ్రామ పంచాయతీ ని సందర్శించి గ్రామ సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ

**-ఆర్జీ-3 జిఎం ఎన్. సుధాకర రావు**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 22 అక్షరం న్యూస్:**

పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకుంటేనే మానవు మనుగడ సాఫీగా సాగిపోతుందని ప్రకృతిని కాపాడుకోవడానికి అందరూ తమ వంతు కృషి చేయాలని రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అన్నారు.జూన్ 5వ తేదీ న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అనుసంధానంతో ఏప్రిల్ 10 నుండి జూన్ 05 వరకు మిషన్ లైఫ్ స్టైల్ పై అవగాహన,ఈవెంట్స్ మొదలగు కార్య కలాపాలను నిర్వహించడం జరుగుతుంది.

అందులో భాగంగా సోమవారం జిఎం కార్యాలయంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం ఎన్ సుధాకర్ రావు మాట్లాడుతూ మన ప్రకృతి, పర్యావరణాన్ని అందరము కాపాడుకోవాలని, కాలుష్య నివారణ కోసం కావలసిన చర్యలను చేపట్టాలని అవసరం ఉన్నంతవరకే విద్యుత్తు ను ఉపయోగించుకోవాలని, లేనియెడల లైట్లు, ఫ్యాన్లు మొదలగు విద్యుత్ పరకరాలను ఆఫ్ చేసి ఉంచాలని, ప్రకృతిని కాపాడుకోవడానికి అందరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, డీజీఎం ఎన్విరాన్మెంట్ పి.రాజారెడ్డి, ఫారెస్ట్ డీజీఎం బి.కర్ణ, డీజీఎం ఐ ఈ డి కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్చేజ్ అధికారులు పి.డి.సుధాకర్, ఈ.నాగేశ్వరరావు, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో మతోన్మాద బీజేపీని ఓడించండి

**సీపీఐ(ఎం.ఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం....**

**- వాస పల్లయ్య సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ హుజూర్ నగర్ డివిజన్ కన్వీనర్**



**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఏప్రిల్ 22(అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ రవన్న నగర్ లో సిపిఐ(ఎం.ఎల్)55వ ఆవిర్భావం సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ హుజూర్ నగర్ డివిజన్ కన్వీనర్ వాస పల్లయ్య మట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని దొడ్డిదారిలో విరమించి, ప్రజా పోరాటాలను నిర్వీర్యం చేసిన తరుణంలో నక్సల్బరి,శ్రీకాకుళ పోరాటాల ప్రేరణతో ఆనాటి విప్లవకారులు కామ్రేడ్ లెనిన్ జయంతి రోజున సిపిఐ(ఎం.ఎల్) పార్టీ ని ఆవిర్భావం చేయడం జరిగింది అన్నారు. నాటి నుంచి నేటి వరకు అనేకమంది వీరులు తమ ప్రాణాలను త్యాగం చేసి, పార్టీని కాపాడి ప్రజలను ఉద్యమాల వైపు నడిపించారని అన్నారు. ఈ క్రమంలో అనేక విజయాలు, అపజయాలు చోటుచేసుకున్నాయి అని గుర్తు చేశారు. విజయాలను స్ఫూర్తిగా తీసుకొని, అపజయాల నుంచి గుణపాఠాలు నేర్చుకుంటూ ప్రజలను దోపిడీదారులకు వ్యతిరేకంగా సమీకరించి ఉద్యమాలు నిర్వహించడమే నేటి మన కర్తవ్యం అన్నారు. రివిజనిజంతో తెగదింపుల తర్వాత పార్టీలో అనేక రకాల అతివాద, మితవాద,అవకాశవాద పెడదోలు సంభవించాయని అన్నారు. వాటిని అధిగమిస్తూ నేడు సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ప్రజా ఉద్యమాలు నిర్వహించడంలో అగ్ర భాగాన ఉందన్నారు. విడిపోయిన విప్లవకారులను ఏకం చేస్తూ ఏకతాటిపైకి తీసుకొచ్చే కార్యక్రమాన్ని చేపడుతూ, విప్లవకారులు ప్రజల ఐక్యతతో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని విజయవంతం చేయటంలో పార్టీ తన కర్తవ్యాన్ని నెరవేరుస్తుంది అన్నారు. పార్టీ ఐక్యత మహాసభల తర్వాత 14 రాష్ట్రాలలో పార్టీని పునర్నిర్మానం చేసి భారత విప్లవానికి వేగుచుక్కగా మారిందన్నారు.ఈనాడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ,హిందూ మతం పేరుతో ఓట్ల రాజకీయం చేస్తున్న బీజేపీని, ఎన్డీఏ కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషిచేయాలి..**

**- మాజీ ఎమ్మెల్యే..చల్లా ధర్మారెడ్డి.**





**వరంగల్ జిల్లా /సంగెం /ఏప్రిల్ 22/అక్షరం న్యూస్.**

ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయిందని,పార్టీ చేరికల మీద ఉన్న దృష్టి ప్రజల సమస్యల పరిష్కారంపై లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం సంగెం మండలంలోని నల్లబెల్లి, బాలునాయక్ తండ, నార్లవాయి, ముమ్మిడివరం, మొండ్రాయి,గొల్లపల్లి, పల్లారుగూడ,వి.ఆర్.ఎన్ తండ,పోచమ్మతండ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..పార్టీ చేరికల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల మీద కాంగ్రెస్ కు లేదు.డిసెంబర్ 9 పోయి 4 నెలలు అయింది..ఇచ్చిన హామీలు ఏమైనయ్ సిఎం?.రైతులకు నట్టేట ముంచి, కష్టాలపాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది.రెండు లక్షల రుణమాఫీ ఎటుపోయింది..మహిళలకు ఇస్తానన్న 2500 ఎటుపోయాయ్..తులం బంగారం ఏటుపోయింది?కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపు.కాంగ్రెస్ పాలనకు..బిఆర్ఎస్ పాలనకు తేడా ఏంటో ప్రతి కార్యకర్త భాధ్యతగా ప్రజలకు వివరించాలి.గత ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను కార్యకర్తలు గ్రహించి ఈ ఎన్నికల్లో ముందుకెళ్లాలి.ప్రతి కార్యకర్త భాధ్యతగా గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటువేయాలని ప్రజలను అడగాలన్నారు.

ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది.కేసీఆర్ పాలనే బాగుండేదని గ్రామాలలో చర్చ జరుగుతున్నది.ఇచ్చిన హామీల నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.పార్టీలో ఉండి ఉన్నతమైన పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన వారిని ప్రజలు విశ్వసించారు.

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తల కృషితో బిఆర్ఎస్ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు ఖాయం.పరకాల నుండి భారీ మెజార్టీ ఇవ్వడం ఖాయం.ఈ సమావేశాల్లో రెడ్ క్రాస్ చైర్మన్,జిల్లా నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు,మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి,జడ్పీటిసి గూడ సుదర్శన్ రెడ్డి,వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య,మండల కో ఆప్షన్ మన్సూర్ అలీ,నాయకులు పులుగు సాగర్ రెడ్డి, జక్క మల్లయ్య,పూజారి గోవర్ధన్, సుతారి బాలకృష్ణ, ఉండీలా రాజు,కక్కర్ల సదానందం,ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు,నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వలసవాదులతో అభివృద్ధికి ఆటంకం

**-అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం...**

**-కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచింది..**

**-తెలంగాణను సాధించుకొని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది.**

**-మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**







**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 అక్షరం న్యూస్**

వలసవాదులతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, అలాంటి వారికి ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సమావేశానికి ఆయాన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కొప్పుల ఈశ్వర్ గారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి యొక్క అభివృద్ధికి కృషి చేసిందన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్త మండలాలు, నియోజకవర్గాలు, కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకొని ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రజలను ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఇది ఇలా ఉంటే నష్టపోయిన రైతులను పెద్దపల్లి ఎమ్మెల్యే ఒక్కసారి అయిన కలసి వారికీ మద్దతు తెలిపారా.. ఎండిపోయిన పంటలను పరిశీలించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేసారని అన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో కష్టాలు, ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవాలని ప్రజలకు కొప్పుల ఈశ్వర్ గారు పిలుపునిచ్చారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాసరి ఉష, తో పాటు. తదితరులు పాల్గొన్నారు

# రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**జ్యోతి నగర్ ఏప్రిల్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ నివాసంలో సోమవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కో ఆప్షన్ సభ్యులు గౌస్ బాబా అంతర్గాం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిటీ బాలురాజ్, పొట్యాల ఎంపిటిసి మస్కం శ్రీనివాస్, వారి సమక్షంలో అంతర్గాం మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ పాషా మాజీ వార్డ్ సభ్యులు దాసరి నంబయ్య (రమేష్ )తో పాటు 100 మంది ఉన్నారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఎమ్మెల్యే వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మా పార్టీ అని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారటీలలో 4 పథకాలు అమలయాని ఎలక్షన్ కోడ్ తర్వాత మరిన్ని బతకలతో పాటు అనేక సంక్షేమ పథకాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ పాటు పడుతుందన్నారు, లిమే 13 తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోలి వివేక్ వెంకటస్వామి తనయుడు లిగడ్డం వంశి కృష్ణలి ని భారీ మెజార్టీతో ప్రతి కార్యకర్త, ప్రజలు గెలిపించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు సంజీవరెడ్డిని సన్మానం చేసిన రెండు రాష్ట్రాల కార్యదర్శి

**జ్యోతి నగర్ ఏప్రిల్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి ఆదివారం ఎన్టిపిసి గెస్ట్ హౌస్ కు వచ్చిన సందర్భంగా ఐఎన్టీయూసీ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ల కార్యదర్శి పూ సాల తిరుపతి తదితరులు ఘనంగా సన్మానించారు. ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకులు చంద్రశేఖర్ జనక్ ప్రసాద్ బాబర్ సలీం పాషా కూడా శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి ఎన్ టి పి సి మధుర్ యూనియన్ నాయకులు వేముల కృష్ణయ్య రాజేశ్వర్ కందుల స్వామి బాదే అంజయ్య పాల్గొన్నారు



# ప్రధాన మంత్రి కౌశల్య కేంద్ర స్కీం కేంద్ర ప్రభుత్వ పథకం నకు సంబందించి ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా అవకతవకలకు పాల్పడిన అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులు అరెస్ట్.

**జ్యోతి నగర్ ఏప్రిల్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర ప్రభుత్వ పథకం కౌసల్య కేంద్ర ం లో స్కామ్ చేసిన సంస్థ గుట్టు రట్టు చేసి నిందితులను అరెస్టు చేశారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస., (ఐజి) రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుల అరెస్టు వివరాలు వెల్లడించారు. సిపి చెప్పిన వివరాల ప్రకారం..

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లిప్రధానమంత్రిలి లికౌశల్యలి లికేంద్రలి (%ావీఖఖ%) అనే పథకం ద్వారా దేశంలోని నిరుద్యోగ యువత ఉపాధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ కోసం ఉచితంగా పలు కోర్స్ లను అందిస్తుంది. ఇట్టి స్కీం ను ప్రభుత్వం భోపాల్ కేంద్రంగా నిర్వహించబడుతున్న లిఅల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్లి అనే సంస్థ ద్వారా దేశంలోని నిరుద్యోగ యువకులలో స్కిల్స్ డెవలప్మెంట్ ను పెంపోందించడం కొరకు ఇట్టి సంస్థ కు భాద్యతలు అప్పగించినది. ఈ యొక్క సంస్థకు సంబందించి మన తెలంగాణ రాష్ట్రం లో హైదరాబాద్ నందు ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగింది. భోపాల్ లో హెడ్ ఆఫీస్ ఆర్గనైజర్ గా సాహిల్ వలి మరియు తెలంగాణ హెడ్ ఆఫీస్ అయిన హైదరాబాద్ లోని మథురానగర్ నగర్ నందు వున్న ఆఫీస్ ఇంచార్జ్ గా ఆవునురి శ్రీనివాస్ భాద్యతలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ ఆఫీస్ పరిధిలో మన రాష్ట్రంలో మంచిర్యాల తోపాటు హుజుర్ నగర్ మరియు జనగామ లో ఈ యొక్క సంస్థ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు వున్నాయి. మంచిర్యాల సెంటర్ ఆర్గనైజర్ గా నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మల్లికార్జున్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. గత 2020 నుంచి ఏడాదికి 320 మందికి చొప్పున ప్రతి సెంటర్ లో నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ లలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుచున్నది. యువకులకు ఇట్టి కోర్సులలో ట్రైనింగ్ కల్పించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక్కొక యువకునికి పదమూడు వేలు చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగినది. కానీ ఈ సవంత్సర%శీ% నుండి 720 మందికి పెంచినది మరియు ఒక్కొక్క యువకుని ట్రైనింగ్ కొరకు మూడువేల రూపాయలు చొప్పున కేటాయించడం జరిగినది. ఇట్టి కోర్స్ లకు హాజరు అయ్యే అభ్యర్థుల అటెండెన్స్ ఆధారంగా మాత్రమే నిధులు కేటాయించబడుతాయి.

మంచిర్యాల లోని సెంటర్ లో ఈ సంవత్సరం 300 అభ్యర్థులు తమ పేర్లను నమోదుచేసుకోవడం జరిగింది. అందులో కూడా ప్రతి రోజు సగటున 50 మంది యువకులే హాజరు అవుచున్నారు. అందువలన సంస్థ కు హాజరు శాతం ప్రకారం తక్కువ నిధులు కేటాయించబడుతున్నాయి. దానివలన సంస్థ కు రాబడి తక్కువ కావడం వలన హెడ్ ఆఫీస్ నిర్వాహకుడు సాహిల్ వలి మరియు హైదరాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ ఆవునురి శ్రీనివాస్ యొక్క సూచన మేరకు మంచిర్యాల సెంటర్ ఇంచార్జ్ మల్లికార్జున్ తనకు పరిచయస్థుడైనా నర్సంపేట కు చెందిన విజయ్ అనే వ్యక్తి యొక్క సూచన మేరకు నర్సంపేట కు చెందిన సలీం జాఫర్ మరియు వెంకటేశ్వర్లు యొక్క సహాయంతో 250 మంది అభ్యర్థుల ఫేక్ ఫింగర్ ప్రింట్ లను తయారు చేసి గైర్హాజరు అయిన అభ్యర్థుల




యొక్క అటెండెన్స్ ను కూడా అట్టి ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా బయోమెట్రిక్ మిషన్ లో నమోదు చేసి అందరు అభ్యర్థులు హాజరు అయినట్లు రిపోర్ట్స్ ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి నిధులను కాజేయుచున్నారు. ఇట్టి స్కామ్ గురించి రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ కి సమాచారం రావడంతో వెంటనే టాస్క్ ఫోర్స్ వారిని రంగంలోకి దింపి మంచిర్యాల లో నిర్వహింపబడుతున్న సెంటర్ నందు సెర్చ్ చేసి అక్కడ ఆఫీస్ ఇంచార్జ్ గా వున్న దేవేందర్ ను విచారించగా ఈ యొక్క స్కామ్ గురించి తెలియడంతో సీపీ గారు మంచిర్యాల పోలీస్ లను ఇట్టి స్కామ్ గురించి విచారణ చేయవలసిందిగా డీసీపీ గారిని, ఆదేశించడంతో మంచిర్యాల పోలీస్ లు దేవేందర్ ను పట్టుకొని అతని ఆఫీస్ లో వున్న ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ను మరియు ఆఫీస్ రికార్డ్స్ ను జప్తు చేసి ఇట్టి స్కామ్ నకు సంబందించి కేసు నమోదు చేసి గౌరవ సీపీ గారి మరియు డీసీపీ గారి ఆదేశానుసరం విచారణ చేపట్టిన మంచిర్యాల పోలీస్ లు హైదరాబాద్ కు చెందిన మల్లికార్జున్ ను, నర్సంపేట కు చెందిన సలీం జాఫర్ ను మరియు వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని వారివద్దనుండి ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారు చేయుటకు ఉపయోగించే సామాగ్రి ని రికవరీ చేయడం జరిగింది. ఇట్టి స్కామ్ లో ముఖ్య సూత్రదారులైన భోపాల్ కు చెందిన సాహిల్ మరియు హైదరాబాద్ కు చెందిన అవునూరి శ్రీనివాస్ తదుపరి విచారణ అనంతరం అరెస్ట్ చేయవలసి వున్నది. నిందితుల వివరాలులి :

1) మల్లికార్జున్, ని: హైదరాబాద్
2) సలీం జాఫర్, ని: నర్సంపేట
3) వెంకటేష్, ని: నర్సంపేట
4) దేవేందర్, ని: మంచిర్యాల

రికవరీ చేయబడిన వస్తువులు:లి



1) ఫేక్ ఫింగర్ ప్రింట్స్
2) ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారీకి సంబందించిన మెటీరియల్
3) అభ్యర్థుల అటెండన్స్ రిజిస్టర్ మరియు డాక్యుమెంట్
4) ల్యాప్ టాప్, బయోమెట్రిక్ మిషన్. స్వాధీనం చేసుకున్నారు.

## సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**రైతులకు అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలి**

**పెద్దపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ – 22 అక్షరం న్యూస్**

జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరపై సకాలంలో కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి, సుల్తానాబాద్ మార్కెట్ యార్డులలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి యాసంగి సీజన్ కు సంబంధించి నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.నాణ్యత ప్రమాణాల ప్రకారం తేమ శాతం వచ్చిన తర్వాత ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.వర్షభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...!





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన, నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు..స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు..

స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు..ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇటిక్యాల వెంకటేష్,కిసాన్ సెల్ అధ్యక్షులు ఇటిక్యాల లింగయ్య,మాజీ సర్పంచ్ లు సర్పంచ్ ఇటిక్యాల నవీన రాజు,ఇటిక్యాల శ్రీనివాస్,సిలువేణి మల్లేశం,ఆరె సంఘ అధ్యక్షులు సిలువేణి తిరుపతి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

## పార్లమెంట్ ఎన్నికలవేళ.. కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**జ్యోతి నగర్ ఏప్రిల్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

గోదావరిఖని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో. సోమవారం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ , జాగిర్దర్ నజీముద్దీన్,ముబీన్, అడ్వకేట్ తాజ్, యూత్ కాంగ్రెస్ నజీమ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి ఎండి హఫీజ్ ఉద్దీన్, వారితో పాటు 100 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 36 డివిజన్ లోని టిఆర్ఎస్, బీజేపీ పలువురు నాయకులు కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, టిఆర్ఎస్ పార్టీ ముస్లిమ్స్ మైనారిటీ అధికారప్రతినిధి ఎండి హఫీజుద్దీన్ కూడా పార్టీలో చేరారు. శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మా పార్టీ అని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశిని గెలిపించాలని కోరారు.

## దేవీ లక్ష్మీనరసయ్యకు సేవ ప్రపూర్ణ అవార్డు..



**జ్యోతి నగర్ ఏప్రిల్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఉగాది పురస్కారాల్లో భాగంగా సోమవారం గోదావరిఖనిలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ లో సామాజికవేత్త దేవీ లక్ష్మీ నరసయ్య ఆర్ జీ వన్ జీఎం చింతల శ్రీనివాస్ . పెద్దంపేట శంకర్. నక్షత్ర చైర్మన్ అనిల్ రాజు. సహజ రాజేందర్. చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గత మూడు దశాబ్దాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ తెలంగాణ ఉద్యమం కోసం తన పోలీసు ఉద్యోగాన్ని త్యాగం చేసి పూర్తిగా ప్రజాసేవకే అంకితమై ప్రతిరోజు ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూ పేదవారిని ఆదుకోవడం అన్నదానం.రక్త దానం. నేత్రదానాలపై అవగాహన. పేదింటి ఆడ పిల్ల పెళ్లిళ్లకు సహాయ సహకారాలు అందించడం వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం .కరోనా కష్ట కాలంలో ధైర్యాన్ని ఇచ్చి పోషకారాన్ని అందించడం జరిగింది. విద్యార్థులకు ప్రోత్సాహక పేదవారికి ఫీజులు కట్టడం. అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా చదువుకు దూరమైన వారికి ఫీజులు కట్టి చదివించడం వివిధ రకాలైన సేవ కార్యక్రమాలు చేస్తున్న దళిత రత్న డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్యను సేవా ప్రపూర్ణ అవార్డు ఇచ్చి వెలుగు సామాజిక సత్యం సంస్థ చైర్మన్ సురభి శ్రీధర్ అభినందించి సత్కరించడం జరిగింది. అవార్డు గ్రహీత దేవి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ గతంలో హైదరాబాదు. వైజాగ్ . ఢిల్లీ. బెంగళూరు. వారణాసి. కేరళ. తిరుపతి. విజయవాడలో ఎన్నో చాలా అవార్డులు తీసుకున్నప్పటికీ. సొంత జిల్లా సొంత ఊరుకు సంబంధించిన వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సొంత వారి సొంత మనుషుల మధ్య ఆత్మీయ స్నేహితుల మధ్య అవార్డు తీసుకోవడం చాలా సంతృప్తినిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమానికి మ్యాజిక్ రాజా యాంకర్ గా వ్యవహరించారు.

## పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి సోమవారం 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ –22 అక్షరం న్యూస్**

02–పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి సోమవారం 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దుర్గం సమ్మయ్య, అక్కపాక తిరుపతి (రెండవ సెట్) , ఆర్నకొండ రాజు, గడ్డం మారుతి, రాముల కార్తీక్ , జుమ్మిడి గోపాల్, అంబాల మహేందర్ , జనగామ నరేష్ , ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ , జాడి ప్రేమ్ సాగర్ (రెండవ సెట్) , దాగం సుధా రాణి , ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మంద రమేష్ తలా ఒక సెట్ దాఖలు చేసారని, అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు గద్దల వినయ్ కుమార్, బొట్ల చంద్రయ్య లు తలా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు నాలుగు రోజులు కలుపుకొని ఇరవై ఐదు మంది అభ్యర్థులు మొత్తంగా 31 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మావోయిస్టు పోస్టర్లు విడుదల..

**సమాచారం ఇచ్చినవారికి నగదు బహుమతి..!**

**పోలీస్ అధికారులతో కలిసి వాల్ పోస్టర్ అవిష్కరించిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.**

జ్యోతి నగర్ ఏప్రిల్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐ పీస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఇతర అధికారులతో కలిసి ప్రజలు.. మావోయిస్టులకు సహకరించొద్దంటూ మావోయిస్టుల వివరాలతో పోస్టర్లు కరపత్రాలను విడుదల చేశారు.పోస్టర్లో ఉన్నవారి గురించి తెలిస్తే.. పోలీసుల కు సమాచారం ఇవ్వాలని సూచించారు. లేకపోతే.. ఫోన్ నెంబర్లు : సి.పి. రామగుండం– 08728 271333, డి.సి.పి. పెద్దపల్లి– 8712656502, డి.సి.పి. మంచిర్యాల– 8712656503, %చీ×దీ% 8712656596,నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల గురించి సమాచారం తెలియజేసిన వారికి.. పోస్టర్లలో ఉన్న విధంగా నగదు బహుమతి అందిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అదేవిదంగా లిఅజ్ఞాతంలో ఉన్నటువంటి మావోయిస్టు సోదరులు పోరాటం చేయాల్సింది అడవిలో కాదు అందరి మధ్య ప్రజా జీవనంలోకి వచ్చి ప్రజా సమస్యల పై చట్ట బద్దంగా పోరాడాలని ప్రజలచే ఎన్నుకోబడి చట్టసభల్లోకి ఎన్నికై పోలీసుల గౌరవ వందనం పొందాలి సీపీ గారు అన్నారు.లి



## విద్యార్థులను సుశిక్షితులుగా తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వ్యాయామ ఉపాధ్యాయ వృత్తి

**కరీంనగర్/సైదాపూర్,ఏప్రిల్22(అక్షరం న్యూస్):**

విద్యార్థులను సుశిక్షితులుగా తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ,వ్యాయామ ఉపాధ్యాయ వృత్తి అని ఎంఈఓ కేవిఎన్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని వెంకేపల్లి ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వెంకట్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం పాఠశాల ఆవరణలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..ఉన్నత విలువలు నేర్పే ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి,వ్యాయామ ఉపాధ్యాయులు లేని పాఠశాలలను ఊహించలేమని,క్రమశిక్షణ,సంస్కారం,ఆరోగ్యాన్ని,గెలవాలనే తపన నేర్పించే వృత్తి వ్యాయామ ఉపాధ్యాయ వృత్తి అనిఉద్యోగ సమయంలో సుశిక్షితులైన సమాజ పౌరులను నిర్మించే వృత్తి వ్యాయామ ఉపాధ్యాయ వృత్తి అని మండల విద్యాధికారి కేతిరి వెంకటనర్శింహారెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని వెంకేపల్లి ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వెంకట్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం పాఠశాల ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమలో పలువురు మాట్లాడుతూ వెంకట రెడ్డి స్నేహ శీలి,నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సహ ఉపాధ్యాయులు,జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు,విశ్రాంత ఉపాధ్యాయులు, గతంలో పని చేసిన పలు పాఠశాలల ఉపాధ్యాయులు,ఆయా పాఠశాలల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు సారయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెరుగు దేవేందర్ రెడ్డి,ఖైరున్నీసా బేగం,మాజీ మండల విద్యాధికారి కొండాల్ రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు



## ఏప్రిల్ 25 తేదిన నామినేషన్ వెయ్యనున్న బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్



హన్మకొండ/హంటర్ రోడ్డు /అక్షరం న్యూస్ :

నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామపార్లమెంట్ నియోజకవర్గాల నుండి పెద్దఎత్తున కషాయదళం తరలి రావాలని పిలుపునిచ్చారు.గ్రేటర్ వరంగల్ పరిధిలోని హంటర్ రోడ్డులో గల బిజెపి పార్లమెంటరీ కార్యాలయంలో నిర్వహించిన వర్ధన్నపేట ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వరంగల్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఈ నెల 25 తేదిన నామినేషన్ వేస్తున్న సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గాల నుండి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలి. హన్మకొండలోని వెయ్యి స్తంభాల గుడి నుండి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది..ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి పాల్గొంటారు.ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులకు మన కార్యకర్తలు సహకరించాలి. మండలాల వారీగా సమావేశాలు నిర్వహించాలి.ఇంటింటా బిజెపి అనే ఎజెండా తో బూత్ స్థాయి ప్రచారం చేసి బిజెపి గెలుపు కోసం కృషి చేయాలి.కాంగ్రెస్ 100 రోజుల పాలనలో... పాలన చేత కాక చేతులు ఎత్తేసింది.ఓటర్లు ఎప్పుడో డిసైడ్ అయ్యారు. బిజెపి ఓటు వేద్దామని.మోడీ పాలననే దేశ ప్రజలు కోరుకుంటున్నారు. ప్రచారానికి వెళ్లిన సమయంలో జనం నుండి విశేష స్పందన లభిస్తోంది. వరంగల్ పార్లమెంట్ స్థానం మనం గెలువబోతున్నాదన్నకు ఈ 20 రోజులు బూత్ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి నా గెలుపుకై కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి కుమార్, %బాజ% మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండెటి శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, వర్ధన్నపేట అసెంబ్లీ కన్వీనర్ కేశవ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ రావు, జెడ్పి వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జెడ్పిటిసి సునీత, %బూాజూ% చైర్మన్లు జక్కు రమేష్, వనం రెడ్డి, కార్పొరేటర్లు అనిత - రంజిత్, సరోజన, నాయకులు బన్న ప్రభాకర్, మండల, డివిజన్ అధ్యక్షులు, పదాదికారులు పాల్గొన్నారు.

## 35వ డివిజన్ లో బీఆరెఎస్, కాంగ్రెస్ నుండి బీజేపీలోకి చేరికలు



వరంగల్ జిల్లా /శివానగర్ /అక్షరం న్యూస్ :భారతీయ జనతా పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ చేతుల మీదుగా బీఆరెఎస్, కాంగ్రెస్ నుండి బీజేపీలోకి దాదాపు 100 మంది స్వచ్ఛందంగా పార్టీలో చేరడం జరిగింది. 35వ డివిజన్ అధ్యక్షులు వైట్ల గణేష్ సమక్షంలో శివనగర్ ప్రాంతానికి చెందిన కొండి శ్రీలత బూత్ అధ్యక్షులు సాయిరాం, డివిజన్ యువమోర్చా అధ్యక్షులు సూరజ్ ఆధ్వర్యంలో%-% ఈ చేరికల కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు అప్పుడు బీఆరెఎస్ ప్రభుత్వంలో,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంతో విసుగుపోయామని, నరేంద్రమోదీ ప్రభుత్వం లోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. మరోసారి మళ్ళీ మోదీ సర్కార్ రావాలంటూ నినదిస్తూ మళ్ళీ మూడవసారి మోదీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ నేను మోదీ కుటుంబ సభ్యుడినే అని ప్రతి ఒక్కరు భావిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయంలో మనవంతు కృషిచేయాలని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది సచ్చేది లేదని నరేంద్రమోదీ సారధ్యంలో నాయకులు,కార్యకర్తలు అంత ఏకమై లోక్ సభ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించుకునేందుకు సిద్ధమయ్యారని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నాడు.ఈ కార్యక్రమంలో ఓబీసీ 35 డివిజన్ ప్రెసిడెంట్ , శక్తి కేంద్ర ఇంచార్జి గడిగొప్పుల రాజు, పిట్టల వెంకన్న, చింతం నవీన్, దాసి రమేష్, యూనిస్, యూసుఫ్, సర్వర్, క్రిష్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలిసెట్ నామినేషన్ వేసిన దాఖలు చేసిన డాక్టర్ కడియం కావ్యా



హన్మకొండ జిల్లా / కలెక్టరేట్ /అక్షరం న్యూస్ :

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా తోలి సెట్ నామినేషన్ ను డాక్టర్ కడియం కావ్య దాఖలు చేశారు. మొదటగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కేఆర్ నాగరాజు, దొమ్మటి సాంబయ్య లతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

## తునికాకు కట్టకు గిట్టుబాటు ధర కల్పించాలి

- తునికాకు కూలీల సమస్యలపై తుడుందెబ్బ అత్యవసర సమావేశం
- తునికాకు సేకరించడం అంటే ప్రాణాలతో చెలగాటమే
- తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్కా యాదగిరి..



మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్:-

తునికాకు కట్టకు గిట్టుబాటు ధర కల్పించాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్కా యాదగిరి డిమాండ్ చేశారు సోమవారం కొత్తగూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంల తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్కా యాదగిరి మాట్లాడుతూ....వేసవిలో 3వ పంటగా తునికాకును గ్రామీణ పేదలు సేకరించడం ద్వారా ఆదాయం పొందుతారని ఎండని సైతం లెక్కచేయకుండా తునికాకు సేకరించడం అంటే ప్రాణాలతో చెలగాటమే అని ఆకులు సేకరించే కూలీలకు 50 ఆకుల కట్టకు ప్రభుత్వం ఇచ్చే మూడు రూపాయలు కాకుండా 25 పైసలు తునికి ఆకు కాంట్రాక్టర్ చెల్లించాలి, కళ్ళాలపై పని చేస్తున్న కల్లెదారులకు హాండ్లింగ్ చార్జీలు 400 రూపాయలు చెల్లించాలని అన్నారు. ప్రాణాలకు తెగించి అకు సేకరించిన కూలీలకు గాయాలైన వారికి ఒక లక్ష, మరణించిన వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు మల్లెల రాము, మండల అధ్యక్ష కార్యదర్శులు పూనెం సందీప్, మల్లెల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి బ్రాహ్మణుడిగా ప్రదీప్ కు పట్టా ప్రదానం

**కేరళ తంత్ర శాస్త్రంలో పూర్తి ఆర్చకుడిగా ప్రశంస పత్రాన్ని పొందిన మొదటి తెలుగు వ్యక్తి**



మండల ప్రజల అభినందనలు

మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్:-

మండల కేంద్రానికి చెందిన కుసుమ ప్రదీప్ కుమార్ గురుస్వామి కేరళ తంత్ర శాస్త్రంలో సంప్రదాయ బ్రహ్మగా తాంత్రిక శిక్షణ పొంది పూర్తి బ్రహ్మనుడిగా ధృవీకరిస్తూ ప్రశంస పత్రాన్ని పొందినట్లు కుసుమ ప్రదీప్ కుమార్ తెలిపారు.కేరళ సంప్రదాయ బ్రహ్మగా తాంత్రిక శిక్షణ పొంది శ్రీ కేరళ తంత్ర పీఠం ఆలప్పుర నుండి పూర్తి దైవ, దేవి, దేవత ప్రతిష్టలు, కుంభాభిషేకాలు, కేరళా తాంత్రిక విధానంలో పూజలు అభిషేకాలు, హెూమాలు చేయుటకు పూర్తిగా యోగ్యుడైన బ్రహ్మనుడిగ గుర్తిస్తూ కేరళ నూతన సంవత్సరము అయిన విషు పర్వదినం అయిన స్నాతకోత్సవంలో ప్రదీప్ గురుస్వామికి కేరళ ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారులు ఆలప్పురలోని మంత్ర పీఠంలో కన్నుల పండువగా జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ప్రదీప్ గురుస్వామి మాట్లాడుతూ ఎంతో కష్ట సాధ్యమైన కేరళా తంత్ర అభ్యసించడానికి అకుంఠిత దీక్షత చేసిన కృషి కారణంగా తాను సాధించగలగానని తెలిపారు. తాను పట్టా పొందిన తరువాత కేరళ ప్రభుత్వం అక్కడి ఆలయాల్లో అర్చకుడిగా ఉద్యోగ అవకాశం కల్పించిన ఇక్కడి రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవ చేయడానికి అక్కడి ఉద్యోగానికి వదిలేయడం జరిగినదని తెలిపారు. పూర్తిగా మలయాళ మాధ్యమంలో జరిగి రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు సమర్ధంగా ఎదుర్కొని పట్టా పొందటానికి ఐదు సంవత్సరాలు పట్టిందని గురుస్వామి తెలిపారు. కేరళ తంత్ర శాస్త్రంలో పూర్తి ఆర్చకుడిగా ప్రశంస పత్రాన్ని పొందిన మొదటి తెలుగు వ్యక్తి కుసుమ ప్రదీప్ గురుస్వామి అని ఈ సంధర్భంగా మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డు ప్రధానం



పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్22/ అక్షరం న్యూస్: మండల కేంద్రానికి చెందిన ఎండి హబీబ్ కు 108 అత్యవసర అంబులెన్స్ సర్వీస్ ఉత్తమ పైలట్ గా అవార్డును అందజేశారు. సోమవారం హైదరాబాదులోని 108 ఎమర్జెన్సీ సర్వీసెస్ హెడ్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో రాష్ట్రస్థాయి 108 ఉద్యోగులకు అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని లో డ్యూటీ చేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వంశీధర్ రెడ్డి మరియు పైలట్ హబీబ్కు రాష్ట్రస్థాయి అత్యుత్తమ అత్యవసర వైద్య సేవ అవార్డును జీవీకే ఈఎంఆర్ఐ తెలంగాణ హెడ్ సి ఓ ఓ ఖాలిద్ మరియు డైరెక్టర్ వెంకటేశం చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్రస్థాయి అవార్డు స్వీకరించినందుకు గాను పెద్దపల్లి జిల్లా 108 అధికారులు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం, జిల్లా ఇన్చార్జి కుమారస్వామి మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రామింగ్ మేనేజర్ సలీం కి కూడా రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రోగ్రామింగ్ మేనేజర్ గా అవార్డు రావడం జరిగింది. ఈ అవార్డు పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## సేవా శిరోమణి అవార్డు అందుకున్న జబ్బార్ ఖాన్



పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్22/ అక్షరం న్యూస్: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ కు శ్రీ క్రోధి నామ సంవత్సరాదిని పురస్కరించుకొని వెలుగు సామాజిక సంస్థ సోమవారం గోదావరిఖనిలో నిర్వహించిన జాతీయస్థాయి ఉగాది పురస్కారాలు-2024 కార్యక్రమంలో సేవా శిరోమణి అవార్డును అందజేశారు. జబ్బర్ ఖాన్ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ అవార్డును సింగరేణి ఆర్జీ-1 జిఎం చింతల శ్రీనివాస్, నక్షత్ర డెవలపర్స్ చైర్మన్లు కంపాటి అనిల్, చిర్ర రాజు, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కజంపురం రాజేందర్, గౌరవ అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ గౌడ్ తోపాటు సురభి శ్రీధర్ సిహెచ్ కిషన్ రావులు ఈ అవార్డును అందజేశారు. కాగా జబ్బార్ ఖాన్ పలు సేవా కార్యక్రమాలతో పాటు పాత్రికేయ రంగంలో చేస్తున్న విశిష్ట సేవాలను గుర్తించి ఈ అవార్డు అందజేసినట్టు నిర్వాహకులు తెలిపారు. తన సేవలను గుర్తించి అవార్డును అందజేసిన సురభి శ్రీధర్కు జబ్బర్ ఖాన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**-జీ.ఎం ఆర్.జీ-3 మరియు ఏ.పి.ఏ ఎన్. సుధాకర రావు.**




పెద్దపల్లి/ సెంటినరీ కాలని/ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్: పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాలని రామగుండం-3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు అన్నారు. జూన్ 5వ తారీఖున ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అనుసంధానంతో ఏప్రిల్ 10 నుండి జూన్ 05 వరకు మిషన్ లైఫ్ స్టైల్ పై అవగాహన, ఈవెంట్స్ మొదలగు కార్య కలాపాలను నిర్వహించడం జరుగుతుందనీ అందులో భాగంగా సోమవారం జిఎం కార్యాలయంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్.జీ-3 మరియు ఏ.పీ.ఏ జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణాన్ని మనం అందరము కాపాడుకోవాలని, కాలుష్య నివారణ కోసం కావలసిన చర్యలను చేపట్టాలని అవసరం ఉన్నంతవరకే విద్యుత్తును ఉపయోగించుకోవాలని అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు మొదలగు విద్యుత్ ఉపకరణాలను ఆఫ్ చేసి ఉంచాలని ప్రకృతిని కాపాడుకోవడానికి అందరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, డీజీఎం ఎన్విరాన్మెంట్ పి.రాజారెడ్డి, ఫారెస్ట్ డీజీఎం బి.కర్ణ, డీజీఎం ఐ ఈ డి కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్చేజ్ అధికారులు పి.డి.సుధాకర్, ఈ.నాగేశ్వరరావు, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలి


**- శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు.**



పెద్దపల్లి/ సెంటినరీ కాలనీ/ ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్:

రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఖాయమని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు అన్నారు. మంథని అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని కలవచర్ల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తో కలిసి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వంశీ కృష్ణకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శీను బాబు మాట్లాడుతూ వంశీ కృష్ణ ఎంపీగా విజయం సాధిస్తే నియోజకవర్గానికి ఎంతగానో మేలు చేస్తారని యువతకు ఉపాధి కల్పనే ద్యేయంగా పనిచేస్తారని అందుకే వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వంశీ కృషకు మద్దతుగా నిలిచి చేతి గుర్తుకు వోటు వేసి గెలిపించాలను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, ఏం పి పి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మండల పార్టీ అద్యక్షుడు రోడ్డ బాపన్న, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మాజీ జెడ్ పి టి సి గంట వెంకట రమణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం రామచందర్ రావు, ఎల్లే రామ్మూర్తి, బి వి స్వామి గౌడ్, దేవ రామస్వామి, ఎండి మంజూర్, కొట్టే సందీప్, కొలిపాక సారయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డికి నివాళులర్పించిన కార్తీక్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్ : మాజీ హోం మంత్రి ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివని కార్తీక్ రెడ్డి అన్నారు. సోమవారం ఇంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంద్రారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ కోసం మొదట గలం విప్పిన నాయకుడని కొనియాడారు.

ఇంద్రారెడ్డిపై అభిమానంతో ఎందరో తమ కుటుంబానికి అండగా నిలుస్తున్నారని, వారి ఆదరాభిమానాలతోనే ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. ప్రజలను తమ కుటుంబం మరిచిపోదనీ, మరింత ఎక్కువ కాలం సేవ చేసే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామ ఇంద్రపాల్ రెడ్డి, కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, రమేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంటుకు 11 నామినేషన్లు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్ : పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గ స్థానానికి సోమవారం పదకొండు (11) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఇప్పటికే నామినేషన్లు వేసిన ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా తోట్ల రాఘవేందర్, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ తరపున అభ్యర్థిగా మహమ్మద్ సలీం, బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ లు సోమవారం రెండవ సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారని తెలిపారు. వీరితో పాటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ప్రజా ఎక్తా పార్టీ అభ్యర్థిగా సానెమ్ రాజ్ గౌడ్, ఆల్ ఇండియా మజ్లీస్-ఇ-ఇంక్విలాబ్-ఇ-మిలాత్ పార్టీ అభ్యర్థిగా మహ్మద్ అబ్దుల్ ఖావీ అబ్బాసీ, స్వతంత్ర అభ్యర్థిగా జి.మల్లేషం గౌడ్, స్వతంత్ర అభ్యర్థిగా మహ్మద్ అఫ్సర్ ఖుద్దుస్, స్వతంత్ర అభ్యర్థిగా ఖడ్గేకార్ శ్రీనివాస్, స్వతంత్ర అభ్యర్థిగా ఇస్లావత్ పాండు నాయక్, స్వతంత్ర అభ్యర్థిగా అమీర్ సాజిద్ ఒక్కొ సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారని వివరించారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటి వరకు మొత్తం 23 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు.

## నామినేషన్ కు భారీగా తరలి రావాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ భారీ ఓట్లను కైవసం చేసుకుని గెలుపొందడం ఖాయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అంతారం నరేష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పార్టీ నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ వేయనున్నారని పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు.రానున్న చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఉద్బోధించారు. కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ కలిసికట్టుగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని బి ఆర్ ఎస్ పార్టీ గెలుపుకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని అన్నారు. బండ్లగూడ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆరే మైసమ్మ టెంపుల్ దగ్గరికి చేరుకొని అక్కడి నుంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు 10 గంటలకు చేరు కోవాలని అక్కడి నుంచి ర్యాలీగా నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లాలని సూచించారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, సీనియర్ నాయకులు నవాబు ముంతాజ్, రాందాస్, కార్పొరేటర్ పాండు, మల్లేష్, జగదీష్, రజాక్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు విష్ణు రెడ్డి, రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీ అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ మంగళవారం నామినేషన్ వెయ్యనుండడంతో మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధుల శ్రీరాములు, ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, కౌన్సిలర్లు నవీన్ కుమార్, బుధోలు కావ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ సెల్ ఉపాధ్యక్షురాలు లక్ష్మి శ్రీ, సురేఖ, కుమార్ శివగంగా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్

**పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ : చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇవాళ రాజేంద్రనగర్లోని రిటర్నింగ్ కార్యాలయంలో తన నామినేషన్ను దాఖలు చేశారు. కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్, రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కే. లక్ష్మణ్ లతో కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పీయూష్ గోయెల్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును మార్చే ఎన్నికన్నారు. నరేంద్ర మోదీ మూడో సారి ప్రధాని మంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఎదురులేదన్నారు. ప్రతిపక్షాలు తమ తమ సిద్ధాంతాలను పక్కనపెట్టి ఇండియా కూటమి పేరుతో ఏకమయ్యాయన్నారు. అయితే ఆ కూటమిలోని పార్టీలకు ఒకరంటే మరొకరికి పడదని పియూష్ గోయెల్ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ కేరళకు వెళ్లి విజయన్ ను, బెంగాల్ కు వెళ్లి మమతా బెనర్జీని విమర్శించడం ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. ఇక దేశంలోని నిరుపేదలు, మహిళలు, వృద్ధులు, యువత సహా అన్ని వర్గాల ప్రజల కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం పని చేస్తోందని పియూష్ గోయెల్ తెలిపారు. మోదీ అనుసరించిన సమర్థవంతమైన విధానాలతో భారతదేశంలో పేదరికం తగ్గిందని ఆయన చెప్పారు. 2030నాటికి భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని గోయెల్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2030 నాటికి దేశంలో పేదరికం అంతరించిపోనుందని ఆయన అన్నారు. ఇక చేవెళ్ల నియోజవర్గంలో తాను భారీ మెజార్టీతో గెలువబోతున్నానని బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు తన గెలుపులో భాగం కాబోతున్నారని ఆయన చెప్పారు. దేశం కోసం అహర్నిశలు పని చేస్తున్న నరేంద్రమోదీని మరోసారి ప్రధానిని చేయడానికి చేవెళ్ల ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. తాను ఎంపీగా విజయం సాధించిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులను తీసుకొచ్చి చేవెళ్లను అభివృద్ధి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్రంలో గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలు రాష్ట్రంలో అమలు కాకపోవడంతో ప్రజలు నష్టపోయారని ఆయన చెప్పారు. ఇక రాష్ట్రంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన చెప్పారు. నామినేషన్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు రవికుమార్ యాదవ్, అందెల శ్రీరాములు, వీరేందర్ గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, తో పాటు.. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గా కోమలి ఆధ్వర్యంలో ట్రూ టేలెంట్స్ వారి స్వరార్చన

నృసింహ సేవాసమితి వారి గోశాలలో



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 22 /అక్షరం న్యూస్ : సోమవారం ఉదయం దుర్గా కోమలి ఆధ్వర్యంలో ట్రూ టేలెంట్స్ వారి స్వరార్చన నృసింహ సేవాసమితి వారి గోశాలలో జరిగింది. పెద్దలు పంచాక్షరయ్య , ఆలయ ఈవో రమాదేవి , స్థానాచార్యులు స్థలసాయి, కృష్ణ చైతన్య అయ్యగారు, ప్రముఖ సంఘ సేవకులు లయన్ గాదె మాధవరెడ్డి వీరితో చిట్టి లలిత హాజరు అయ్యారు కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాద భరితంసాయంత్రం.తాతోలు దుర్గాచారి సతీమణి సంస్మరణార్థం ప్రమీలా సాహితీ వేదికగా మైసూర్ నుండి విచ్చేసిన కవయిత్రి జ్యోశ్యుల ప్రభాశాస్త్రి కి అవార్డును ప్రదానం చేసారు.కవులు, గాయకులు పాల్గొని తమ కవితలతో, గానాలతో అలరించారు.ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు లయన్ గాదె మాధవరెడ్డి ప్రసంగం ఆకట్టుకుంది.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

**పార్లమెంట్ ఎన్నికల్లో కలిసికట్టుగా సత్తా చాటుదాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 22/ అక్షరం న్యూస్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరయ్య ఆహ్వానం మేరకు పాల్వంచ బిఆర్ఎస్ నాయకులు కిలారునాగేశ్వరరావు కనగాల బాలకృష్ణ తదితరులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి క్యాంపు కార్యాలయంలో పొదెం వీరయ్య ని కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా మనందరం ప్రయత్నం చేద్దామని దానికి మీరు మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు స్పందించిన కిలారునాగేశ్వరరావు మీతో కలిసి ప్రయాణం చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఈరోజు నుండి మీతో కలిసి ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని మహబూబా బాద్ మరియు ఖమ్మం నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం మనందరం కలిసికట్టుగా ప్రయాణం చేద్దామని రాబోయే రోజుల్లో భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడానికి మన వంతు కృషి చేద్దామని ఈ రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి మనందరం ముందుకు సాగుదామని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాసంఘాలను వివిధ సంఘాల నాయకులను కలుపుకొని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దానికోసం కృషి చేద్దామని పేర్కొన్నారు ఈ సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కనకాల బాలకృష్ణ. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరియాల రవికుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు సీనియర్ నాయకులు ఎస్.కె రసూల్ తమ్ముళ్ల వెంకటేశ్వరరావు రైతు నరసింహా రావు మహిళా కాంగ్రెస్ నాయకురాలు సరిత కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి సంభశివరావు వరుణ్ బసవరాజు శీను పసిమా హసీమ తదితరులు పాల్గొన్నారు

## త్రివేణి కి గర్వకారణంగా నిలిచిన సివిల్స్ ర్యాంకర్





అలేఖ్య .డైరెక్టర్ వీరేంద్ర చౌదరి

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్ : ఇటీవల విడుదలైన యు పి ఎస్ సి ఫలితాల్లో 938వ ర్యాంక్ సాధించిన రావూరి సాయి అలేఖ్య ను త్రివేణి పాఠశాల యాజమాన్యం సన్మానించడం జరిగింది. నగరంలోని త్రివేణి పాఠశాలలో రావూరి సాయి అలేఖ్య ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివి 2011వ సంవత్సరంలో 559 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.ఈ సంవత్సరం యుపిఎస్సి ఫలితాల్లో 938 వ ర్యాంకును సాధించినందుకు త్రివేణి పాఠశాల పూర్వ విద్యార్థిని అయినందున సాయి అలేఖ్యకు యాజమాన్యం సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థిని సివిల్స్ లో ర్యాంక్ సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉందని సాయి అలేఖ్య తన జీవితంలో అత్యున్నత స్థాయిని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ త్రివేణి కృష్ణవేణి, విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు త్రివేణి పాఠశాల సెంట్రల్ టీం మెంబెర్ సిహెచ్ అప్పారావు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## తలంబ్రాల బుకింగ్ ఈనెల 25 వరకు పొడిగింపు

- **టిఎస్ ఆర్టిసి కార్గో ద్వారా ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో భక్తుల ఇండ్ల వద్దకు చేరుస్తాం**
- **భద్రాచలం డిపో మేనేజర్ వి. రామారావు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్22 /అక్షరం న్యూస్ : శ్రీసీతారాముల కల్యాణ తలంబ్రాలు టిఎస్ ఆర్టిసి కార్గో ద్వారా ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో రూ. 151 చెల్లిస్తే భక్తుల ఇండ్ల వద్దకు చేరుస్తామని భద్రాచలం డిపో మేనేజర్ వి. రామారావు సోమవారం తెలిపారు. తలంబ్రాల బుకింగ్స్ ఈనెల 25 వరకు పొడిగించామని కావున భక్తులు తలంబ్రాలను బుక్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ కు తరలి రావాలి : రామేశ్వరం నరసింహ




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని గండిపేట్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామేశ్వరం నరసింహ అన్నారు. మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి కాసాని జ్ఞానేశ్వర్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న నేపథ్యంలో ఆయన పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు గండిపేట మండలం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి అక్కడ నుంచి ర్యాలీగా తరలి వెళ్ళడం జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## కొండగట్టుకు హనుమాన్ దీక్ష భక్తులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 22 : మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం హనుమాన్ దీక్ష భక్తులు ఇరుముడి కట్టుకున్న సందర్భంగా ఆలయంలో జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూ హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఆలయ అర్చకులు పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో హనుమాన్ దీక్ష భక్తులకు ఇరుముడి కట్టారు.ఆలయంలో భక్తులు ప్రజలు హనుమాన్ జయంతి కి ముందు రోజు జై హనుమాన్ జై జై హనుమాన్ నినాదంతో రఘునాథపల్లి నుండి కొండగట్టు పుణ్యక్షేత్రానికి వెళ్లారు స్వామి వారి కృపఉంటుందని పూజారి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలధారణ వేసుకున్న స్వాములు కందుల అనిల్ కుమార్, కొన్నే సతీష్, కోళ్ల సందీప్, పెర్నె అనిల్,శ్రీ మహాదేవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా బచ్చు చిరంజీవి గుప్తా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,ఎంపీటీసీ సభ్యురాలు పేర్ని ఉషా రవి దంపతులు,పద్మశాలి యువజన సంఘం జిల్లా నాయకులు కరీంకొండ ప్రదీప్, భక్తులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు షురూ..

**పనులు ప్రారంభించిన ఎంపీడీవో ఎన్. వీరేశం**



హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్):

ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులకు రంగం సిద్ధమైంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్, కొత్తపల్లి, వంగర, రంగయ్యపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా మంజూరైన అభివృద్ధి పనులను సోమవారం ఎంపీడీవో ఎన్. వీరేశం ప్రారంభించారు.మండల వ్యాప్తంగా 20 ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.60 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీరు, టాయిలెట్స్, కరెంటు రిపేర్, తరగతి గదుల మైనర్ రిపేర్ మొదలగు పనులు ఉన్నట్లు తెలిపారు. ఈ పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ల ఆధ్వర్యంలో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ మేరకు పనులను మే 30 వరకు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సంతోష్ కుమార్,ఏపిఎం దేవానంద్, పంచాయతీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, గుడికందుల మధు, అనంతరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

**ఏఐటీయూసీ మేడే పిలుపు పోస్టర్ ఆవిష్కరణ**




హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్):

కార్మికుల హక్కుల కోసం సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరముందని ఎఐటియుసి నాయకులు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామ పంచాయితీ వద్ద ఎఐటియుసి మేడే పిలుపు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 75 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలలో 29 చట్టాలు రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులకు భంగం కలిగించే నాలుగు కోడ్ లు తెచ్చిందని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలకు నిర్ణయాలు వదిలేసి కార్మకుల శ్రమదోపిడి చేస్తూ పనికి తగిన వేతనం ఇవ్వకుండా పెత్తందారి వర్గాలు సొమ్ము చేసుకుంటున్నాయని అందోళన వ్యక్తం చేసారు. కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ అందజేయాలని,న్యాయమైన పించన్ అందించాలని డిమాండ్ చేసాడు. సంఘటిత, అసంఘటిత కార్మికులు ఒక్క తాటిపై వచ్చి ఎర్రజెండా నీడన హక్కుల సాధనకు ఒకతాటిపైకి వచ్చి పోరాటాలకు సిద్ధంకావాలన్నారు. ప్రతి కార్మికుడు మేడే వేడుకలలో పాల్గొనాలని, మండల కేంద్రాలలో ఎర్రజెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి జక్కు రాజుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆదరి రమేష్, జిల్లా సమితి సభ్యులు శనిగరపు రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఓదేలు, భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు చిట్యూరి రాజయ్య, సభ్యులు సారయ్య, మాడుగుల బాబు, గుడికందుల వెంకట్, బాబు, రాజేష్, వేముగంటి రాజేష్, మాడుగుల రాధ,మాట్ల రుద్రయ్య, బోయిని సంపత్, మూల రంజీత్, మాడుగుల రాజేందర్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట

**ఎన్టీఆర్ నగర్, తాజ్ నగర్, సోఫా కాలనీ సొసైటీ అధ్యక్షులు విఠల్.**

**గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**









శేరిలింగంపల్లి ఏప్రిల్ 22 అక్షరం క్రైమ్ ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గ్రామం లో శ్రీశ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట మహొూత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఎన్టీఆర్ నగర్, తాజ్ నగర్, సోఫా కాలనీ సొసైటీ అధ్యక్షులు విఠల్. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామదేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహొూత్సవంలో పాల్గొనడం అదృష్టకరం అన్నారు. ప్రజలపై అమ్మవారి చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఎన్టీఆర్ నగర్,తాజ్ నగర్, సోఫా కాలనీ కాలనీ వాసులు, భక్తులు, పిల్లలు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు సంఘటితం కావాలి



రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ నాయకులు డ్యాగల సారయ్య

హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్):

రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలందరూ సంఘటితం కావాలని రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ నాయకులు డ్యాగల సారయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ చైతన్య ర్యాలీని ఉద్దేశించి బిజెపి నాయకులు మాట్లాడిన మాటలను ఖండించారు. జేఏసీ ఉద్యమకారుల గూర్చి బిజెపి నాయకులకు మాట్లాడే అర్హత లేదన్నారు. మోడీ ఏ పని చేసిన ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరించుకుంటారని అన్నారు. అంబేద్కర్ పుట్టిన స్థలాన్ని, చనిపోయిన స్థలాన్ని మోడీ అభివృద్ధి చేశారని, చౌకబారు మాటలు మాట్లాడిన స్థానిక బిజెపి నాయకులు ఆ స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలుసా అని ప్రశ్నించారు. అంబేద్కర్ జ్ఞానాన్ని గూర్చి అతను రాసిన రాజ్యాంగం గొప్పతనాన్ని గూర్చి ఐక్యరాజ్యసమితి మహనీయుని పుట్టినరోజును ప్రపంచవ్యాప్తంగా విశ్వవిజ్ఞాన దివాసుగా జరుపుకోవాలని నిర్ణయం చేస్తే, అది మోడీ చేశాడని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాచరిక పాలన అంతమై అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ఏర్పడిన ప్రజాస్వామిక పార్లమెంటరీ వ్యవస్థల కు, నూతనంగా నిర్మించిన పార్లమెంట్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టమని డిమాండ్ చేస్తే ఆ మాట ను బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. రామాలయం ప్రారంభోత్సవానికి ప్రస్తుతం ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను పిలవకుండా ఆదివాసి మహిళ ను అవమానించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా నేడు హనుమకొండ హరిత కాకతీయ హొటల్ లో నిర్వహించబోయే రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నామినేషన్ కు భారీగా కదిలిన నర్సంపేట బీజేపీ శ్రేణులు..



వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం /ఏప్రిల్ 22 అక్షరం న్యూస్/నర్సంపేట నియోజకవర్గం నుండి బీజేపీ నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ప్రొ,,సీతారాం నాయక్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా ఖానాపురంలోని ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర కొబ్బరికాయ కొట్టి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాంటెస్టెడ్ అభ్యర్థి కథంపాటి పుల్లారావు, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, వివిధ మండల నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇంఛార్జులు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన జిల్లా వర్కింగ్ సెక్రటరీగా అంబాల కుమార్ నియామకం



ఓదెల /పెద్దపల్లి ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని .. కనగర్తి కనగర్తి గ్రామానికి చెందిన అంబాల కుమార్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా వర్కింగ్ సెక్రెటరీగా నియమితులయ్యారు ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో సోమవారం నిర్వహించారు ఈ నేపథ్యంలో లోక సభ ఎన్నికలో అనుసరించాల్సిన విధానాలను , అంబేద్కర్ ప్రవేశ పెట్టిన రాజ్యాంగ చట్టానికి లోబడి అనుసరించాలని పలు సూచనలు చేశారు అదేవిధంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అడ్వైజర్ కోటగిరి పాపయ్యకు జిల్లా వర్కింగ్ సెక్రటరీగా అంబాల కుమార స్వామికి నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కోసం బహుజన నవ సమాజ నిర్మాణం కోసం తప్పకుండా మా వంతు కృషి చేస్తామని మాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు కార్యవర్గ సభ్యులైన సదయ్య, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు,

## బిఆర్ఎస్ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించిన: మాజీ ఎమ్మెల్యే పెద్ది





వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్ /ఏప్రిల్ 22 అక్షరం న్యూస్/

రానున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి "శ్రీమతి. మాలోత్ కవిత" గెలుపు కోసమై నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నర్సంపేట పట్టణంలోని జి ఆర్ గార్డెన్స్ నందు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.లిఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ..– నియోజకవర్గంలో 100% వి ఓ బిల్లింగ్ లను ఎస్డి ఎఫ్ లో సాంక్షన్ చేస్తే వాటిని ఇక్కడ ఎమ్మెల్యే ఆపడం జరిగింది.– సాంక్షన్ అయిన నిధులను వాడుకోవాలని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.– ఇప్పుడు మీ ప్రభుత్వం ఉంది కాబట్టి నర్సంపేట నియోజకవర్గానికి ఒక్క జీవో అయినా తీసుకొని రా..– చెన్నారావుపేట ప్రజలు 5 వేల ఓట్ల మెజారిటీ నీకు ఇచ్చారు.. పంటలు ఎండిపోతుటే మీరు ఎం చేస్తున్నారు?– ముళ్ళు కుచ్చుకుంటున్న చెట్ల మధ్యలో నుండి వెళ్లి మరీ చెన్నారావుపేట మండలానికి నీళ్లు రావడం కోసం గీసుకొండలోని డి బి ఎమ్ 40 కాలువ వద్ద క్రాస్ రెగ్యులేటర్ ని 9 కోట్ల రూపాయలతో కట్టించాను.. – సీఎం దగ్గరకు మీరు వెళ్ళరు.. అతను మీ దగ్గరకు రారు.. మరి 6 గ్యారెంటీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు మీరు ఎం సమాదానం చెపుతారు?.– వెనుకబడ్డ నర్సంపేట నియోజకవర్గానికి రక్తాన్ని చెమటగా మార్చి అనేక నిధులు తేచ్చాను.– మీ మీ గ్రామ పంచాయతీలలో మంజూరైన నిధులను రద్దు చేస్తున్నారు..– 5 ఏళ్ళు పోరాటం చేసి పాకాల మీద బ్రిడ్జి మంజూరు చేయించాను.– ఎన్నో పర్మిషన్లు తీసుకువచ్చి శంకుస్థాపన చేసి టెండర్లు కూడా అయ్యాయి. కానీ ఇప్పుడు ఇంకా పనులు ప్రారంభం కాలేదు.. దీనిని రేవంత్ రెడ్డి నిలిపివేశారు.. దీనికి ఎవడు బాధ్యత వహించాలి?– పోయిన ఎన్నికల్లో ఏ ఊరిలో ఎన్ని ఓట్లు వచ్చాయో నేను చూడలేదు.. ఎందుకంటే నియోజకవర్గ ప్రజలు మొత్తం నా వాళ్లే కాబట్టి..– నా సొంత మండలం కంటే 10 కోట్ల ఎక్కువ నిధులను చెన్నారావుపేట మండలానికి ఇచ్చాను..– నిధుల కోసం ఫైళ్లు పట్టుకొని అటెండర్ దగ్గరనుండి ఆఫీసర్ స్థాయి వరకు సత్సంబంధాలు పెట్టుకొని నియోజకవర్గానికి కావలసిన నిధులకోసము నేను తిరిగినంతగా ఏ ఎమ్మెల్యే తిరుగులేదు..– కాబట్టి ఈ విషయాలన్నీ నియోజకవర్గ ప్రజలకు గ్రహించాలి.– వచ్చే మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు మన భవిష్యత్ ఎన్నిక..– కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మాలోత్కవిత గెలుపు అంటే నర్సంపేటలో ఇది మన అందరికీ గెలుపు – ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత ని నర్సంపేట నియోజకవర్గం నుండి అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ భాద్యులు, జెడ్పిటిసి, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచ్, క్లస్టర్ భాద్యులు, పిఎసిఎస్ చైర్మన్, మండల కమిటీ గ్రామ కమిటీ బాధ్యులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి

- **హాస్టల్స్ దందా చాలా బాగుంది...!**
- **మురికి కూపంలో కొట్టుమిట్టాడుతున్న హాస్టల్స్**
- **అంజయ్య నగర్ లో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న హాస్టల్స్..!**
- **హాస్టల్స్ నిర్వాహకులకు మూడు పువ్వులు ఆరు కాయలు!**



శేరిలింగంపల్లి ఏప్రిల్ 22 అక్షరం క్రైమ్ ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలో గల అంజయ్య నగర్ లో హాస్టల్స్ దందా మూడు పూవులు ఆరు కాయలుగా వెలుగు చూస్తుంది, కనీస సేఫ్టీ ప్రికాషన్స్ లేకుండా 100 గజాలు, 80 గజాలలో మేడ మీద మేడలు కట్టి ఆరు, ఏడు అంతస్తులు నిర్మించి.. కనీస మౌలిక వసతులు కూడా లేకుండా హాస్టల్స్ దందా యదేచ్చగా కొనసాగుతుంది.

### చూసి చూడనట్లు వదిలేస్తున్న జిహెచ్ఎంసి అధికారులు.

ఇది ఇలా ఉంటే అంజయ్య నగర్ రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో 24 సంవత్సరాల ఒక సాఫ్ట్వేర్ ఉద్యోగి హాస్టల్ నీటి సంపులో పడి మృతి చెందడం విషాదం చోటుచేసుకుంది, ప్రాథమిక సమాచారం మేరకు రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే ఈ అంజయ్య నగర్ లో పుట్టగొడుగుల ఉన్న హాస్టల్స్.. సమీపంలో ఉన్న హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మైండ్ స్పేస్ తదితర ప్రాంతాల లో పనిచేసే ఉద్యోగులు, ఉద్యోగ గమ్యస్థానానికి దగ్గరవడంతో హాస్టల్స్ లో ఉంటున్నారు. వివరాల్లోకి వెళితే షణ్ముఖ్ (24) అనే వ్యక్తి పీజీ మెన్స్ హాస్టల్లో ఉంటూ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు, సోమవారం ఉదయం టిఫిన్ తెచ్చుకునేందుకు హాస్టల్ నుండి బయటికి వెళ్ళాడు, టిఫిన్ పార్సల్ తీసుకొని తను ఉంటున్న హాస్టల్ కు వచ్చి గేటు తెరుచుకుని లోపటికి వచ్చాడు, అదే సమయంలో నీళ్ల సంపు పైకప్పు తెరిచి ఉండడంతో నీళ్ల సంపులో పడిపోయాడు, తలకు బలమైన గాయం తగిలి నీళ్ల సంపులోనే మృతి చెందినట్లు సీసీ కెమెరాలు ఆధారాలతో తెలిసింది. ఈ ప్రమాదాన్ని అక్కడ పనిచేసే వారు కూడా గమనించలేకపోయారు, విషయం తెలుసుకొని నీళ్ల సంపు లో పడిన వ్యక్తిని వెలికితీశారు, అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిసింది. నీళ్ల సంపు పైకప్పు పెట్టకుండా నిర్లక్ష్యం ఊహించిన హాస్టల్ యజమాని మధుసూదన్ రెడ్డి పై కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు. ఒక నిర్లక్ష్య హాస్టల్ నిర్వహణ ధోరణికి నిండు ప్రాణాలను బలి తీసుకున్న నేపథ్యం.

### కనీస సేఫ్టీ ప్రికాషన్స్ లేకుండా హాస్టల్స్ నడుపుతున్న యజమాన్యం.

ఇప్పటికైనా అంజయ్య నగర్ లో నిర్మిస్తున్న హాస్టల్స్ పై జిహెచ్ఎంసి అధికారులు ఈ అక్రమ నిర్మాణాలు, అక్రమ హాస్టల్స్ పై ఉక్కు పాదం మోపాలని అక్కడ నివసిస్తున్న ప్రజలు వేడుకుంటున్నారు.

# శబరి నుంచి ..నా చెయ్యి పట్టుకోవే పాట విడుదల



హైదరాబాద్,ఏప్రిల్22(అక్షరంన్యూస్)

వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించగా అనిల్ కాట్జ్ దర్శకత్వం వహించారు. చిత్రం దిడుదల దగ్గర పడుతుండడంతో ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. తాజాగా 'నా చెయ్యి పట్టుకోవే అంటూ సాగే పాటను విడుదల చేశారు. అయితే.. 'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుందర్ సంగీతం అందించారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృతా సురేష్ పాడగా 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది. సినిమాలో వరలక్ష్మి శరత్ కుమార్ కుమార్తెగా నటించిన నివేక్షపై కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాటను తెరకెక్కించారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది. నా చెయ్యి పట్టుకోవే...' సాంగ్ విడుదలైన సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ... 'ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. వరలక్ష్మి శరత్ కుమార్ నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణగా ఉండబోతోందని.. తల్లిగా ఆమె నటించిన తీరు, కుమార్తె కోసం పడే తపన ప్రతి ఒక్కరినీ కదిలిస్తుందన్నారు. వరలక్ష్మి శరత్ కుమార్ తొలిసారి ఓ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశారని. తల్లీ కుమార్తె మధ్య సన్నివేశాలు అందర్నీ ఆకట్టుకుంటయ్యాన్నారు. కథలో కీలకమైన సందర్భంలో ఈ సాంగ్ వస్తుంది. భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. మే 3న పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని చెప్పారు.

## రజనీ చిత్రం ఫస్ట్ లుక్‌పై భారీ స్పందన



హైదరాబాద్,ఏప్రిల్22(అక్షరంన్యూస్

సూపర్‌స్టార్ రజనీకాంత్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో ఒక చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. రజనీ 171 వ సినిమాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానరుపై నిర్మాత కళానిధి మారన్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ విడుదల చేయగా, రజనీకాంత్ అభిమానులతో పాటు ప్రేక్షకుల నుంచి విశేష స్పందనను రాబట్టుకుంది. సినిమా టైటిల్‌ను విడుదల చేయనున్నట్లు లోకేశ్ తన సోషల్ మీడియాలో తెలపడంతో నెట్టింట ఇప్పుడు ఈ వార్త బాగా హల్‌చల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం లోకేశ్ కనగరాజ్ హైదరాబాద్‌కు వచ్చి నాగార్జునకు స్టోరీ చెప్పడం, అది నచ్చి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో న్యూస్ చక్కర్లు కొడుతోంది. దీంతో మునుపెన్నడు చూడని మల్టీస్టారర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇప్పటికే రానా, దల్కర్ సల్మాన్ ఇందులో కనిపించబోతున్నట్లు తెలుస్తుండగా ఇటీవలే సీనియర్ నటి శోభన, శృతిహసన్ కూడా ఈ చిత్రంలో భాగమవుతునట్లు వార్తలు వినిపిస్తుండడంతో ఈ సినిమాపై రోజురోజుకు అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. కాగా నాగార్జున తాజాగా ధనుష్ హీరోగా రూపొందుతున్న కుబేరా సినిమాలోనూ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ చిత్రం టైమ్ ట్రావెల్ కథ అని కొందరు, లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ చిత్రాలలోని రోలెక్స్‌కు రిలేటెడ్‌గా ఈ సినిమా ఉండబోతుందనే వార్తలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాకు తంగమ్ అనే పేర్ను ÷నైల్ చేసినట్లు తెలుస్తోండగా జూన్‌లో ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లి ఈ ఏడాది చివరకు సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ఎ÷-టాన్ చేస్తున్నారు. అన్బరివు స్టంట్స్, అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు. దీని తర్వాత 'ఖైదీ 2' మొదలు పెట్టనున్నట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో లోకేష్ తెలిపాడు. రజనీకాంత్ నటించిన తాజా చిత్రం ఈ వేసవిలో విడుదల కానుంది.

# రామ్‌చరణ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఉంది






హైదరాబాద్,ఏప్రిల్22(అక్షరంన్యూస్)

బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్

ఆపరేషన్ వాలెంటైన్'తో తెలుగువారికి పరిచయమైన బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న ఆమె .. రామ్‌చరణ్‌ను తాను ఎంతగానో అభిమానిస్తున్నట్లు చెప్పారు. 'చరణ్ అంటే నాకెంతో ఇష్టం. డ్యాన్స్ అద్భుతంగా ఉంటుంది. ఎప్పటి నుంచో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని అనుకుంటున్నా. నా తదుపరి తెలుగు సినిమా ఆయనతోనే ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. 'బడే మియా ఛోటే మియా' కోసం వయసులో తనకంటే 30 ఏళ్లు పెద్దవాడైన అక్షయ్ కుమార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఆమె స్పందించారు. 'ఈ విషయంపై ప్రతి ఒక్కరికీ విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. వయసులో పెద్దవారైన పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించడానికి నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే, స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నప్పుడు ఎక్కువ మంది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించవచ్చు. అక్షయ్ కుమార్ సూపర్ స్టార్. ఆయనతో వర్క్ చేయడాన్ని నేనెంతగానో ఎంజాయ్ చేశా. ఎంతోమంది ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలనుకుంటారు. కొంతమందికి మాత్రమే ఆ అవకాశం లభిస్తుంది. తమ చిత్రాల్లోకి నటీనటులుగా ఎవరిని తీసుకోవాలనేది పూర్తిగా దర్శకుల నిర్ణయం. కాబట్టి దాని గురించి నేను పెద్దగా మాట్లాడాలనుకోవడం లేదు. అగ్ర నటులతోనే కాకుండా యువ హీరోల చిత్రాల్లోనూ నటించాలనుకుంటున్నా' అని ఆమె తెలిపారు. 2017లో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకున్నారు మానుషి చిల్లర్. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'సామ్రాట్ పృథ్వీరాజ్'తో ఆమె తెరంగేట్రం చేశారు. 'ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ', 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాల్లో నటించారు. సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో హీరోయిన్‌గా తొలుత తనకే అవకాశం వచ్చిందని.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ వదులుకున్నట్లు తెలిపారు.

# శరవేగంగా విశ్వంభర షూటింగ్

## సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్



హైదరాబాద్,ఏప్రిల్22(అక్షరంన్యూస్)

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. 'భారీ సెట్‌లో యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ పూర్తయింది. 26 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో ఇంటర్వెల్ ఫైటింగ్ సీన్స్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం 54 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని రూపొందించారు. ఈ సన్నివేశం సినిమాకే అదనపు ఆకర్షణ కానుంది. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్ లక్ష్మణ్ పర్యవేక్షణలో దీన్ని చిత్రీకరించారు. హైలెవెల్ వీఎఫ్ఎక్స్‌లతో ఫాంటసీ ప్రపంచాన్ని సృష్టించారు' అని సినీ వర్గాల వెల్లడించాయి. ఇటీవల హనుమాన్ విగ్రహం వద్ద చిరు దిగిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరలైన సంగతి తెలిసిందే. ఇది సినిమాలో ఎలా ఉంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. సోషియో ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న 'విశ్వంభర' వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల కానుంది. 18 ఏళ్ల తర్వాత చిరు-త్రిష ఈ సినిమా కోసం కలిసి నటిస్తుండడంతో దానిపై అభిమానుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. విజువల్ ఎఫెక్ట్స్‌కి ప్రాధాన్యమిస్తూ రూపొందిస్తున్న ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తున్నారు. దాదాపు రూ.200 కోట్ల భారీ బ్జడెట్‌తో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు టాక్. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక బ్జడెట్‌తో రూపొందుతున్న సినిమాగా ఇది నిలవనుంది. ఇక దీనిలో త్రిష ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు టాక్. ఆమెతో పాటు సురభి, ఇషాచావ్లా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# రావు రమేశ్ ప్రధాన పాత్రలో మరో సినిమా



హైదరాబాద్,ఏప్రిల్22(అక్షరంన్యూస్)

తమిళ, మలయాళ, హిందీ క్యారెక్టర్ నటులు తెలుగు పరిశ్రమను ఏలుతున్న ఈ సమయంలో తెలుగు నటులు తమ ప్రాతినిధ్యాన్ని నిలబెట్టుకోవాలంటే ఎంతో కష్టపడాలి, వైవిధ్యం చూపించాలి. అలా నిలబెట్టుకున్న నటుల్లో రావు రమేష్ ని ప్రథమంగా చెప్పుకోవచ్చు. ఎంతమంది ఎన్నివిధాలుగా పోటీగా వున్నా, రావు రమేష్ తనదైన శైలిలో, తనదైన మాటలు, హావభావాలతో తెలుగు ప్రేక్షకులని రంజింపచేస్తూ, తనకుంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అటువంటి రావు రమేష్ చిన్న పాత్రల దగ్గర నుండి, ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ నటుడిగా తెలుగు ప్రేక్షకులకి ఎంతో వినోదం పంచారు, ప్రేక్షకులకి ఎంతో దగ్గరయ్యారు. అయితే ఇప్పుడు దర్శక నిర్మాతలు రావు రమేష్ ని దృష్టిలో పెట్టుకొని కథలు రాసుకుంటూ అతన్ని ప్రధాన పాత్రలో చూపించి ప్రేక్షకులకి నూటికి నూరు శాతం వినోదాన్ని అందించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో మొదటి ప్రయత్నంగా 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' సినిమా పూర్తయింది,

విడుదలకి సిద్ధంగా వుంది. ఇందులో రావు రమేష్ ప్రధాన పాత్ర పోషిస్తే, లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ఆ సినిమా తరువాత దర్శకుడు మారుతి టీమ్ ప్రోడక్ట్ మరియు వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకొక సినిమా ఈరోజు ప్రారంభం అయింది. అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ ఇందులో జంటగా నటిస్తుండగా, బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకుడు, ఎ విజయ్ పాల్ రెడ్డి నిర్మాత. ఈ సినిమా పేరు 'బ్యూటీ' అని పెట్టారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ఈరోజు జరిగాయి. దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వీరశంకర్, సుబ్బు మంగాదేవి, డార్లింగ్ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఇది ఒక ప్రేమ, కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో తెరకెక్కబోతున్న చిత్రం అని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. మే 2వ తేదీ నుండి చిత్రీకరణ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సినిమాకి విజయ్ బుల్గానిన్ సంగీతం, సిద్ధం మనోహర్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకో సినిమా కూడా రేపు ప్రారంభం కానుంది. సందీప్ కిషన్ కథానాయకుడు, నక్కిన త్రినాథ రావు, దర్శకుడు. రాజేష్ దండా నిర్మాత, ఏకే ఎంటర్ టైనమెంట్స్ అధినేత అనిల్ సుంకర ఈ సినిమాలో భాగస్వామ్యం.

## గంగాదరలో నేడు బీజేపీ కిసాన్ మోర్చా రైతు సమ్మేళనం

**-నేడు గంగాదర లోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లోజరిగే**
**-రైతు సమ్మేళనం ని విజయవంతం చేయండి**
**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి**




**చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర లోని శుభ్యమస్తు ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున రైతు సమ్మేళనం ని నిర్వహిస్తున్నారు. ఈ రైతు సమ్మేళనం కి ముఖ్య అతిధిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ప్రభారి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి లు, పాల్గొంటారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి తెలిపారు. కావున బీజేపీ నాయకులు,బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కృష్ణా రెడ్డి అన్నారు.

## తోటి స్నేహితులకు జ్యూస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన పులి ఆరోహి




**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 22 అక్షరం న్యూస్:** తాను చదువుతున్న పాఠశాలలో తోటి స్నేహితులకు మ్యాంగో జ్యూస్ ప్యాకెట్లు పంపిణీ చేసి ఆకట్టుకున్న పులి ఆరోహి మండలంలోని గుడ్ షెఫర్డ్ పాఠశాలలో సోమవారం కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థిని పులి ఆరోహి ఆమె చదువుతున్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విజయవంతంగా 2023- 24 సంవత్సరం చివరి పరీక్షలు దిగ్విజయంగా ముగించుకొని 2024-25 విద్యా సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా తమ తోటి స్నేహితులు వేసవి సెలవులను ఆహ్లాదంగా గడపాలని కోరుకుంటూ సుమారుగా 300 మంది కి జ్యూస్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆరోహి తల్లితండ్రులు పులి మౌనిక ఇంద్రకరణ్ రెడ్డి లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది వీరితోపాటు పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు సిలువేరి శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి అలేఖ్య ను అభినందించి సన్మానించిన జిల్లా కలెక్టర్ గౌతమ్




**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే సివిల్ సర్వీసెస్ పరీక్ష-2023 లో 938 వ ర్యాంక్ సాధించిన జిల్లాకు చెందిన సాయి అలేఖ్య సోమవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సాయి అలేఖ్య ను అభినందించి సత్కరించారు. సాయి అలేఖ్య బోనకల్ మండలం, గోవిందాపురం (ఎల్) గ్రామ వాస్తవ్యులు కాగా, ఆమె తండ్రి పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేయుచున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, సాయి అలేఖ్య తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు జవాబు దారితనంతో వ్యవహరించాలి

**- అదనపు కలెక్టర్ బి. సత్య ప్రసాద్**





**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలని, నూతన పంచాయతీ రాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా, మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాలు, వడగాలులు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో త్రాగునీటి సరఫరాకు అత్యంత ప్రాముఖ్యత నివ్వాలని, ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. త్రాగునీటి వనరులు గుర్తించి అందుబాటులో ఉంచాలన్నారు. బోర్లు ఫ్లషింగ్ చేయాలని, అవసరమగు మరమ్మతులు చేయాలని, పంప్ సెట్లు అన్ని పనిచేయునట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే ప్రయివేటు నీటి వనరులను లీజుకు తీసుకోవాలన్నారు. ట్యా%శీ%కర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాల్సిఉన్నచోట గ్రామ పంచాయతీల ట్యా%శీ%కర్లను వినియోగించాలన్నారు. నర్సరీలు, విద్యుద్దీపాలు, మురుగు కాల్వలు, అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంటిపన్నులు, లే అవుట్ అనుమతులు, నాలా ట్యాక్స్ సక్రమంగా వసూలు చేయాలన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాల విడుదలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. వద్ద దెబ్బ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట కూలీలకు అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. నీడ, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో బీఆర్‌యస్ పార్టీదే భవిష్యత్






**- తెలంగాణ ప్రజల హక్కులు కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలి..**
**- కేసీఆర్ గారి పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు...**
**- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరీ సహకారం తో ఖమ్మం లో బీ.ఆర్.యస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం..**
**- మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది..**
**- ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది..**
**- రైతులకు 25వేల నష్టపరిహారం తో పాటుగా వరి పంటకు రూ. 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలి..**
**- సాగునీరు, తాగునీరు ప్రజలకు ఇవ్వకపోవడం తో పాటుగా రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయని కాంగ్రెస్ కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి...**
**- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాం..**
**- ఖమ్మం రూరల్ మండల బీ.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు**
**- పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఎంఎల్సీ , జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**

**ఖమ్మం /తల్లాడ 22 ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలని అలానే కష్టకాలం లో పార్టీకి అండగా నిలబడుతానని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్ అన్నారు. సోమవారం నాడు ఖమ్మం రూరల్ మండలం మండలం పల్లెగూడెం గ్రామం లోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు బీ.ఆర్.యస్ పార్టీ మండల ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,ఎంఎల్సీ ,జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తో కలసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఏనాడు తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం మన రాష్ట్ర ప్రజల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల ఎంపీలు మాట్లాడలేదని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీ.ఆర్.యస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. శాసనసభ ఎన్నికల ముందు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామని రైతులు, ప్రజల నుండి వినిపిస్తుందని తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. సాగునీరు, తాగునీరు లేక రైతాంగం తో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఎకరాకు 25 వేలు పంట నష్టపరిహారం తో పాటుగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు పండిన వరి పంటకు రూ. 500/- వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు బిడ్డగా ఎప్పుడు రైతు శ్రేయసు కోసం ఆలోచిస్తా అని అందులో భాగంగానే నష్టాల్లో ఉన్న రాజేశ్వరపురం షుగర్ ఫ్యాక్టరీ కొనుగులు చేసి ఆనాటి నుండి నేటి వరుకు రైతుల కోసమే నడపడం జరుగుతుందని గుర్తు చేశారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రజల వద్దకు వెళ్లి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన తీరును వివరించాలని కోరారు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా లాంటి విప్లవాత్మక పథకాలు దేశం లోనే ఎక్కడ లేవని అలాంటి పథకాలను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసి రైతుకు పెట్టుబడి సహాయం, పుష్కలంగా సాగునీరు, ఉచిత విద్యుత్, పంట కొనుగోలు చేసి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. తను ఎంపీ గా గెలవకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని తరువాత కేంద్రం పై పోరాడి పలు రోడ్లను నేషనల్ హైవే లాగా మార్చడం తో పాటుగా వందల కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకువచ్చి ఎన్నో గ్రామాల మధ్య లింక్ రోడ్లను బీటీ రోడ్లగా మార్చమని గుర్తు చేశారు అలానే రైల్వే పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని ఆయన బరోసా ఇచ్చారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, జడ్పీటీసీ వరప్రసాద్, ఎంపీపీ బెల్లం ఉమా, వైస్ ఎంపీపీ దర్గయ్య, లక్ష్మణ్, పేరం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కవల పిల్లలు

**-బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివ కుమార్**



**వరంగల్ జిల్లా /సంగెం /ఏప్రిల్ 22/అక్షరం న్యూస్:** వరంగల్ జిల్లా, పరకాల నియోజకవర్గం, గీసుగొండ మండలం, గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ బిజెపి అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో మొగిలిచెర్ల,రెడ్డిపాలెం పరిధిలో ఉన్నటువంటి పోలింగ్ బూత్ లలో వరంగల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తూ,డోర్ స్టిక్కర్లు వేస్తూ, పాంప్లెంట్ పంచుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకు వెళుతూ సుడిగాలి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ మొన్న జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బిజెపి బిఆర్ ఎస్ ఒక్కటే అని పదేపదే బహిరంగ సభలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం మూలకంగా బిజెపి పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో చాలా నష్టం జరిగిందని అన్నారు.కానీ ముమ్మాటికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో కవల పిల్లల లాంటి వారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్,బిఆర్ ఎస్ పార్టీలు లోపాయి కారి ఒప్పందం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్లమెంట్ సభ్యుల గెలుపును ఎవరు ఆపలేరని దుయ్య బట్టారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరు రమేష్ ఏ నియోజకవర్గానికి పోయిన ఆ నియోజకవర్గ ప్రజలు పార్టీలకు అతీతంగా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలకు దిక్కులేదు దేశవ్యాప్తంగా అమలు చేస్తారట కూటిల రాయి తీయనోడు ఏటీల రాయి తీసినట్లుగా, కన్నతల్లికి పెట్టనోడు పిన్న తల్లికి బంగారి గాజులు చేపిస్తా అనే చందంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఉందని తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలలో 12 ఎంపీ సీట్లు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చ జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కామగోని రఘుపతి, డివిజన్ నాయకులు, లెంకలపల్లి స్వామి, రాధారపు మల్లికార్జున్, కునమల్ల రవి, అప్పని సాగర్, నమతా బాజీ రామకృష్ణ, నరిసెట్టి చంద్రమౌళి, గణిపాక స్వామి, కార్యకర్తలు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ మార్బుల్ హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలో గ్రానైట్ మార్బుల్ షాపుల్లో పని చేస్తున్న హమాలీ కార్మికుల యొక్క కూలి రేట్లు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా తమ యొక్క వేతనాలు పెంచాలని రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన ఒప్పందం చేయాలని కోరుతూ అనేక దఫాలుగా యాజమాన్యాలతో చర్చలు జరిపి చర్చల విఫలం కావడంతో హమాలి కార్మికులు గత ఆరు రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా సోమవారం తల్లాడలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో లిప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావులి పాల్గొని ప్రసంగిస్తూ యాజమాన్యాలు తమ వైఖరిని మాని కార్మికుల్ని ఆదుకోవాలని పెరుగుతున్న నిత్యవసరాలు అనుకూలంగా తమ కూలి రేట్లు పెంచాలని కోరుతున్న యాజమాన్యాలు మాత్రం నిమ్మకు నీరుతున్నట్లుగా వ్యవహరించడం చాలా విషాదకరమని వారు అన్నారు ఆరుగాలం పనిచేస్తున్న హమాలి కార్మికుల పట్ల ఇంతటి నిర్లక్ష్యం సరియైనది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా యాజమాన్యాలు తక్షణమే వేతన ఒప్పందం చేసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు..

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఎగుమతులు దిగుమతులు చేస్తూ మిల్లు కారా?నాలు కర్మాగారాలు షాపుల్లో సిమెంటు ఐరన్ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు చట్టబద్ధమైన హక్కుల లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పనిచేస్తున్న ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగితే యాజమాన్యాల సహకారంతో కొంత ఆర్థిక సహకారం స్తున్నారే తప్ప ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు లేకపోవడం వల్ల హార్దికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. ఎగుమతులు దిగుమతులు చేసే హమాలీ కార్మికులకు తక్షణమే పని భద్రతతో కూడిన సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని 65 ఏళ్ల నిండిన కార్మికులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి రమణ పటాన్ నాగుల్ మీరు తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు రాఘవ రామకృష్ణ వెంకటేశ్వర్లు రాఘవరావు నరేష్ రవి శ్రీను కృష్ణయ్య నాగేశ్వరావు కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-గ్రామీణాభివృద్ధి సంస్థ- గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ**



**వరంగల్ జిల్లా /సంగెం /ఏప్రిల్ 22/అక్షరం న్యూస్:** చింతలపల్లి గ్రామంలో ఝాన్సీ లక్ష్మీ బాయి గ్రామ సంఘం ఆధ్వర్యంలో వడ్లకోనుగోలు కేంద్రం ప్రారంభించిన తసీల్దార్ రాజ్ కుమార్ ఎంపీడీఓ రవీందర్, మండలంలోని చింతలపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని , తేమ లేకుండా చేసిన ధాన్యాన్ని మాత్రమే కాంట వేయాలని తసీల్దార్ రాజ్ కుమార్ తెలిపారు, ఎంపీడీఓ రవీందర్ మాట్లాడుతూ వడ్లు కొనుగోలు చేయుటకు కమీటీ సభ్యులు సిద్దగా ఉండాలని తెలిపారు, సెంటర్లో ప్యాడి క్లినర్ , అప్ డేటెడ్ వేయింగ్ మిషన్ , సరిపడ టార్పాలిన్స్, వడదెబ్బ తగలకుండా టెంటు సరిపడ తాగునీరు మరియు ఓఆర్ యస్ ఏర్పాటు చేయాలని తెలిపారు. తేమ శాతం 17 శాతం, తాలు 1శాతం, మట్టి పెల్లలు రాళ్లు,1శాతం ,చెడిపోయిన మొలకెత్తిన మరియు పురుగులు తిన్న ధాన్యం 5శాతం , పూర్తిగా తయారు కాని ధాన్యం ముడుచుకుపోయిన మిశ్రమం 3శాతం, తక్కువ రకముల మిశ్రమం చెత్త తాలు పళ్ళు రాళ్లు పెల్లలు లేకుండా తీసుకురాగలరని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తసీల్దార్ రాజ్ కుమార్,ఎంపీడీఓ రవీందర్, ఎపియం కిషన్,కార్యదర్శి రాజ్ కుమార్ సిసి సురేశ్,శత్రజ్ఞుడు కమీటీ సభ్యులు కవిత,రాధిక,మంజుల,లక్ష్మీ, ప్రవీణలత మరియు విజయ రైతులు ఇండ్ల రవి, పాపయ్య ,యాకయ్య హమాలి శ్రీను, భద్రయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్




- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల రైతాంగానికి నష్టం.
- ప్రతి పంటకు ఎం ఎస్ పి చట్టం చేయాలని పార్లమెంట్ లో డిమాండ్ చేశాం...
- ఓట్ల కోసమే కాంగ్రెస్ వాగ్దానాలు...
- ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది..
- రైతు వెంట నిలిచిన కేసీఆర్ కి మద్దతుగా పార్లమెంట్ ఎన్నికల్లో బీ.ఆర్.యస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి..
- తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను ఢిల్లీలో కాపాడేది బీ.ఆర్.యస్ పార్టీ మాత్రమే ..

**ఖమ్మం/ తల్లాడ 22 ఏప్రిల్ (అక్షరంన్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల తెలంగాణ రైతాంగం నష్టపోతుందని బీ.ఆర్.యస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం నాడు ఉదయం ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించిన ఆయన అక్కడ ఉన్న రైతులు, హమలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన కరువు తో సాగునీరు, తాగునీరు లేక రైతులు, ప్రజలు ఇబ్బందులు



పడుతున్నారని రాష్ట్రంలో సాగునీరు అందకపోవడం వల్ల వరి పంట ఎండిపోయి రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు వెంటనే పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట సాగు చేయడానికి బాగా ఖర్చు వచ్చిందని దిగుబడి తగ్గిందని రైతులు తనతో మాట్లాడుతూ చెప్పారని అయితే రైతాంగ సమస్యల పై పార్లమెంట్ లో మాట్లాడినప్పుడు. ఎన్నోసార్లు ఎంఎస్పీ (మినిమం సపోర్ట్ ప్రైస్) అమలు చేయాలని దానికి ప్రత్యేక చట్టం చేయాలని కోరిన కేంద్రం స్పందించలేదన్నారు. స్వామినాథన్ ఇచ్చిన సూచనలు అమలు చేయాలన్న స్పందన లేదన్నారు. ఓట్ల రాజకీయం కోసమే కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు చేస్తుందని రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, పెన్సన్లు పెంచి ఇస్తామన్న హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆ విషయాని ప్రజలు తెలుసుకొని మరల కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం గొంతెత్తి మాట్లాడేది ఒక్క బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలే అన్నారు అందుకే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలిసిన అవసరం ఉందన్నారు రైతాంగానికి పెద్దపేట వేసిన కేసీఆర్ కు మద్దతుగా కారు గుర్తు పై ఓటేసి బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, మాటేటి నాగేశ్వరరావు, చిన్ని కృష్ణారావు, సతీష్, నరేష్, మెంతుల శ్రీశైలం, కోలేటి నవీన్, గునుగుంట్ల వాసు తాళ్లూరి శ్రీనివాస్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

# కార్యకర్తలతో అన్యోన్యంగా ఉండే నాయకుడు బండి సంజయ్

- కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు అవకాశ వాదులు
- దేశం కోసం పనిచేసేది బీజేపీ మాత్రమే.
- రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు



**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల కోసం పోటీ పడుతుతున్నటువంటి అభ్యర్థులు,రాజేందర్ రావు, వినోద్ కుమార్ రాజకీయ పురావాసం కోరేటువంటి అవకాశవాదులేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు ఆరోపించారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జీలతో సోమవారం మండల కేంద్రం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైంటువంటి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ కి ఆదరణ లేదని కేవలం ఉనికి కోసమే పోరాడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఏనాడైనా ప్రజాక్షేత్రం తో సంబంధం ఉందా అని ప్రశ్నించారు.దేశ వ్యాప్తంగా మోదీ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాద్యత బీజేపీ కార్యకర్తలదేనని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులను వివరించాలని సూచించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ లు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని తెలిపారు. గతంలో కంటే రెట్టింపు మెజారిటీ తో బండి సంజయ్ ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు మావురపు సంపత్, బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యవర్గ సభ్యులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జిలు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ వాటి మిత్రపక్షాలను ఓడించండి



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐఎంఎల్ మాస్ లైన్ అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు నూక పోగు రాజారత్నం ఎగరేయటం జరిగింది. సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కె లాల్ మియా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టారని. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు బ్యాన్ చేశారని. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో కూడా ఉద్యోగాలు కల్పించడంలో బిజెపి వైఫల్యం చెందిందని. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమిలో అవినీతిపరులు. హంతకులు. రేపిస్టులు. ప్రజా వ్యతిరేకులు ఉండి పోటీ చేస్తున్నారని. ప్రధానంగా దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాదపాసిస్టు విధానాలతో రాముడు పేరుతో మూడోసారి అధికారులు రావాలని. మోడీ అమిషాలు సిబిఐ. ఈడి దాడులతో ప్రతిపక్ష పార్టీలను నాయకులను అరెస్టు చేయటం. వారు ప్రచారం చేసుకోవటానికి కూడా డబ్బులు లేకుండా వారు బ్యాంకు లావాదేవీలను స్తంభింప చేయటం. నీ సిగ్గుగా మోడీ బిజెపికి 400 సీట్లు వస్తాయని ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి పాలనలో మీరు చూసింది ట్రైలరే అని మూడోసారి గెలిపిస్తే అసలు సినిమా ముందు చూపిస్తానని అహంకారం మాటలతో దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని అన్నారు. ప్రజలు ప్రజాస్వామ్యకు వాదులు. కార్మిక కర్షకులు ముక్తకంఠంతో మోడీ హటావో దేశ్ కు బచావో అనే నినాదంతో ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం తమ ఓటు హక్కు తో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని అదే మన దేశానికి ఇచ్చే నిజమైన దేశభక్తిని. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఓటేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గోడల పుల్లమ్మ ఎస్ కే జానీ మరియమ్మ చాపల మడుగు రావేలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌ను ప్రధానిగా చూద్దాం..

- బలరాం గెలుపు అభివృద్ధికి మలుపు
- బలరాం నాయక్ గెలుపును కోరుతూ భద్రాచలంలో పొదెం, తెల్లం, బలరాం నాయక్ విస్తృత ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 22 /అక్షరం న్యూస్ :** దేశానికి సుస్థిరత కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని, అందుకే ప్రధానిగా రాహుల్ ని చేయాలనీ, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన పోరిక బలరాం నాయక్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని డిసిసి అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపును కోరుతూ సోమవారం భద్రాచలం పట్టణంలోని పలు ప్రధాన కూడల్లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ తో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ... ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలివీస్తోందని దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏర్పడ బోనుందని ఆయన జోష్యం చెప్పారు. ప్రజలంతా అభివృద్ధిని కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర, దేశ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్న విశ్వాసం ప్రజల్లో కలిగిందన్నారు. మోడీ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా ప్రజల మార్పును కోరుకున్నారో, అదే మార్పును దేశవ్యాప్తంగా కోరుకుంటున్నారని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి పోరిక బలరాం నాయక్ ను గెలిపించడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. భద్రాచలం ఏజెన్సీని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. త్వరలోనే పుణ్యక్షేత్ర ప్రగతి జరుగుతుందని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు నలుపు దుర్గాప్రసాద్, ఇంచార్జి తోటకూర రవిశంకర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎసి సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.ఏ.రసూల్,యశోద రాంబాబు, తమ్మల్ల వెంకటేశ్వర రావు, అడబాల వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దారా తరుణ్ మిత్ర, యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, నియోజకవర్గ అధ్యక్షులు చింతిర్యాల సుధీర్, కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు, కోళ్లపూడి వరుణ్, మద్దాలి రాము, బసవరాజు, కాపుల శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సరిత, హసీనా, వసీమ, జయ, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు గర్నెపల్లి అశోక్ కుమార్, శీలం రామ్మోహన్ రెడ్డి, రత్నం రమాకాంత్, నవాబ్, యలమంచిలి చిన్నూ, రాజీవ్ బాను మైనారిటీ సెల్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలి

- పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** అర్హులకు అందని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు.. వెనుకబాటుకు గురవుతున్న బడుగు బలహీన వర్గాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తేనే నిరుపేదల అభివృద్ధి సాధ్యమవుతుందని పరికపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కొణిజర్ల మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరికపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఆర్థిక అంశాల కంటే ముందున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రభుత్వాలకు తగిన దిశా నిర్దేశించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనేక గ్రామాలలో యువతి, యువకులు బ్రతుకుదెరువు లేక హైదరాబాదు లాంటి నగరాలకు బ్రతుకుదెరువుకు వలస వెళుతున్నారు. గ్రామాలు వట్టిపోతున్నాయి. పేద వర్గాలకు ఉపాధి ఉద్యోగాలు ఆదాయం సమకూర్చే ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మడం జరుగుతున్నది.. జాతీయ రహదారుల నిర్మించడానికి రైతుల భూములకు తగిన నష్టపరిహారం వారి బ్రతుకుదెరువు కొరకు ఎలాంటి క్రియాశీలక చర్యలు చేపట్టకపోవడం హృదయ విధారకమని ఆందోళన చెందారు. తెలంగాణ జిల్లాలో ఏ ఒక్క కేంద్ర పరిశ్రమ రాకపోవడం శోచనీయమని అన్నారు.

## వివాహానికి హాజరై ఆశీస్సులు అందజేయండి

- కడియంకు ఆహ్వానం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 22 :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని డాక్టర్ కడియం కావ్యలను హన్మకొండలోని వారి నివాసంలో సోమవారం ఖిలాషాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రంగు సంతోష్ కుమార్ గౌడ్ వివాహానికి హాజరై మీఆశీస్సులు అందచేయాలని ఆహ్వానించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ చీటకోయిల, గ్రామ నాయకులు ఉడుత కృష్ణమూర్తి, మీసాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు ఓటేద్దాం..!

- చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని గెలిపిద్దాం.!
- హాఫీజ్ పెట్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్,




**శేరిలింగంపల్లి ఏప్రిల్ 22 అక్షరం ప్రతినిధి :** హాఫీజ్ పెట్ డివిజన్ నందిని నగర్, అంబేద్కర్ నగర్ లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్. జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు, హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవం





**జ్యోతి నగర్ ఏప్రిల్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** శ్రీ శ్రీ శ్రీ త్రితండి చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనం లతో సోమవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఎంపీటీసీ వికాస్ తరంగిణి శాఖ -197 ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు మన మేడిపల్లి సెంటర్ లోని రామాలయం మందిరము నుండి వికాస తరంగిణి సభ్యులు మరియు విశ్వ భారతి పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు కొలిపాకశ్రీధర్, దీపికా తిరుపతిరావు, శ్రీపతిరావు, కెఎస్ఎన్ రావు, యాదగిరి సార్, సభ్యులు పాల్గొన్నారు . మేడిపెల్లి చౌరస్తాలో ధరిత్రి దినోత్సవ ప్రాశస్త్యం గురించి సభికులకు విపులంగా వివరిస్తూ భూమాత ను కాలుష్యం కోరల్లోంచి విముక్తి కల్పించాల్సిన అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ తరఫున చెప్యాల కేశవ రావు, కృష్ణమనేని సత్యనారాయణ రావు, పొన్నమనేని సతీష్ రావు, వికాస తరంగిని బాధ్యులు కొలిపాక శ్రీధర్, పుల్లూరి దీపిక, చెప్యాల అంజలి, చెప్యాల శ్రీపతి రావు, వాల రాజ్యం, వాల శారద మరియు విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మూల రాముకు భారత్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్):** బ్రెయిన్ వో విజన్ సొల్యూషన్స్ అనే సంస్థ విద్యారంగంలో విశేష సేవలు అందించిన వారికి ప్రతి ఏడాది అవార్డులను అందజేస్తుంది. అందులో భాగంగా సుమతి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉమెన్స్ కాలేజీ లో అధ్యాపకులుగా పనిచేస్తున్న మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన మూల రాము భారత్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు ను అందుకున్నారు. ఆదివారం విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ ఆవరణలో డాక్టర్ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చీఫ్ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ సీఈవో డాక్టర్ గణేష్ నాగ్ ఈ అవార్డును అందించారు. అవార్డు అందుకున్న మూల రాము ను సుమతి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యాజమాన్యం, విద్యార్థులు అభినందించారు.

## వెలిచాల నామినేషన్‌కి చొప్పదండి నుండి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 22(అక్షరం న్యూస్ ):** సోమవారం రోజున కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రవీందర్రావు నామినేషన్ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణం నుండి ఆటోలలో కాంగ్రెస్ కార్యకర్తలను తరలించినారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ జెండా ఊపి నామినేషన్ కార్యక్రమం ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మానస -గంగయ్య గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కదారి శంకర్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం రమేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ గుమస్తా మరణానికి కారణమైన అధికారులపై చర్యలు చేపట్టాలి



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** కొనిజర్ల మండలం అంజనాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గుమస్తాగా పనిచేస్తున్న భూక్య ప్రసాద్ తనకు రావలసిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కుటుంబ పోషణ భారం అవుతుందని పంచాయతీ కార్యదర్శి కోరగా స్పందించని పంచాయతీ కార్యదర్శి పై అధికారులకు తెలిపినందున తక్షణమే నువ్వు విధుల నుంచి వెళ్ళిపో పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి నిన్ను బయటకు రాకుండా నిర్బంధం చేయిస్తానని బెదిరింపులకు పంచాయతీ కార్యదర్శి పాల్పడగా మనోవేదనకు గురైన భూక్య ప్రసాద్ 28 .0 3. 2024 రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగినది నాటినుండి నేటి వరకుగత 26 రోజులుగా నరకయాతన అనభవించి ఈరోజు ఉదయం భూక్య ప్రసాద్ చనిపోవడం జరిగినది. భూక్య ప్రసాద్ కుటుంబము వీధిన పడ్డది ఆయనమరణానికి కారణమైన పంచాయతీ కార్యదర్శి భూక్యా రమేష్ ను సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తన కుటుంబానికి 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశము కల్పించాలని సంబంధిత అధికారులు ఎంపీడీవో .ఎంపీవో. డిపిఓ .లపై తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**- గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి**
**- శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీనుబాబు**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 22 అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషిచేసి ,రాబోయే ఎంపీ ఎన్నికల్లో పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డ వంశీకృష్ణ ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు.. సోమవారం రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో దుద్దిళ్ల శ్రీను బాబు ,పెద్దపెల్లి ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశికృష్ణ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు కలవచర్ల గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు..ఈసందర్భంగా కొద్దిగా శ్రీనుబాబు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబును ఎలా గెలిపించుకున్నారో పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రతి కార్యకర్త గెలుపు నకు కృషి చేయాలని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడడమే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్లతిరుపతి యాదవ్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, బర్ల శ్రీనివాస్, కొలిపాక సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేతకానీ కులానికి 4% రిజర్వేషన్ కొరకు కృషి చేస్తా

**- పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమసే**



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 అక్షరం న్యూస్:** నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ చేస్తుందని, మన నేతకానీ కులానికి ప్రత్యేక కేటగిరి గా గుర్తించి 4%రిజర్వేషన్ వచ్చే విదంగా కృషి చేస్తానని బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ని ఆర్కే. గార్డెన్ లో జరిగిన మాదిగ -నేత కానీ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గొమస శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గొమసే మాట్లాడుతూ నేను పేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ని అని నాకు పేదల కష్ట, సుఖాలు తెలుసు అని, అవతల వ్యక్తులు డబ్బు సంచులతో వస్తున్నారని, వారికి డబ్బు సంపాదించడం తప్ప పేదల కష్టసుఖాలు తెలియవు అని అన్నారు. ప్రతి నేతకాని, మాదిగ సోదరుడు ఈ ఎన్నిక మీ ఎన్నిక అని నేనే ఎంపీ అభ్యర్థి ని అని పని చెయ్యాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మాదిగ నేతకని ఓట్లు సుమారు 4లక్షల ఉన్నాయి ఈ ఓట్లు మొత్తం గంప గుత్తగా మన కి పడుతాయి అని దీనికి ప్రతి కార్యకర్త సైనికుని లెక్క పని చేయ్యాలి అని అన్నారు.

## పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించిన అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు



**ఓదెల./ పెద్దపల్లి ఏప్రిల్22. (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పెద్ద కొమిర మండల పరిషత్ పాఠశాలలో మౌలిక వసతుల నిర్మాణం పనులను ప్రారంభించిన అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శనవేనా సరోజన ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ ఆధ్వర్యంలో పనులు నిర్మాణ కోసం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో మిగిలిపోయిన పనులు పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయడం కోసం అదే విధంగా త్రాగునీటి సరఫరా పూర్తి చేయడం కోసం దాదాపు నాలుగు లక్షల 50 వేల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ చైర్మన్ శనవేనా సరోజన సి ఏ పద్మలత సీసీ మారెళ్ళ శ్రీనివాస్ ఐలవేనా శ్రీలత ఉపాధ్యాయులు సత్యం ఓంకార్ సదేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు అత్యధిక సీట్లు ఇచ్చిన బీజేపీని గెలిపించండి





**-బీసీ ప్రధాన మంత్రి మోడీ ని మరోసారి**
**-దేశానికి ప్రధాన మంత్రిని చేద్దాం**
**- బీజేపీ ఓబీసీ మోర్చా సమావేశం లో పిలుపు**

**చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్ ):** ఓబీసీ మోర్చా సామాజిక సమ్మేళనం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండల గర్శకుర్తి లో నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ ఓబీసీ నాయకులు మాట్లాడుతూ బీసీ ప్రదాని మోడీని తిరిగి ప్రధాన మంత్రిగా చేద్దామని, అలాగే తెలంగాణా రాష్ట్రం లో బీసీ లకు అత్యధిక ఎంపీ స్థానాలు ఇచ్చిన బీజేపీ పార్టీని గెలిపించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతితులుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆనంద్ గౌడ్,బీజేపీ రాష్ట్ర నాయకులు విఠల్,ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్,కార్యదర్శి విజయ్ భాస్కర్ , కోర్డినేటర్ సుధ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దూలం కళ్యాణ్,ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,దుబ్బల శ్రీనివాస్ జిల్లా,మండల స్థాయి ఓబీసీ మోర్చా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూపీఎస్సీ 938వ ర్యాంక్ సాధించిన సాయి అలేఖ్యను సత్కరించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షల్లో 938వ ర్యాంక్ సాధించిన రావూరి అలేఖ్య ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సన్మానించారు. సమాజానికి సేవ చేయాలనే తపన,పట్టుదలతో ర్యాంకు సాధించిన అలేఖ్య తో పాటు తల్లిదండ్రులకు పోలీస్ కమిషనర్ స్వీట్లు పంచి అభినందించారు. మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న రావూరి ప్రకాశ్‌రావు, పద్మశ్రీ దంపతుల కుమార్తె అలేఖ్య ప్రాథమిక విద్య ఖమ్మంలోని త్రివేణి స్కూల్, తల్లాడ, నేలకొండపల్లి, కొత్తూరులోని ప్రైవేట్ స్కూళ్లలో పూర్తిచేశారు. తండ్రి ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో చదివిన ఆమె ఇంటర్మీడియట్ విజయవాడలోని శ్రీచైతన్య కాలేజీలో, ఉస్మానియా యూని వర్సిటీ బీఏ పూర్తిచేశాక వారణాసిలోని బెనారస్ యూనివర్సిటీ నుంచి రూరల్ డెవలప్‌మెంట్‌లో పీజీ చదివి గోల్డ్‌మెడల్ సాధించారు.. అనంతరం హైదరాబాద్‌లో సివిల్స్ కోచింగ్ తీసుకున్నారు.పోలీస్ కమిషనర్ కార్యాలయం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అవినాష్ కుమార్ పాల్గొన్నారు.





# అధ్యయనం పురోగతికి మార్గం ..

**- ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో లెనిన్ జయంతి..**

**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** వైరా:అధ్యయనం పురోగతికి మార్గం అని అధ్యయనం ద్వారా పరిపూర్ణమైన అవగాహన ఏర్పడుతుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం సోవియట్ విప్లవ పితామహుడు లెనిన్ 154 జయంతి సందర్భంగా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో లో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో చే భగత్ అధ్యయన కేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రపంచంలో శ్రామిక వర్గ అధికారం మాత్రమే పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించిన అసమానతలను రూపుమాపుతుంది అని నిరూపించిన గొప్ప సోషలిస్టు నిర్మాణ దక్షుడు లెనిన్ అన్నారు. సోవియట్ యూనియన్ విజయం మూడోవ ప్రపంచ దేశాల్లో వలస పాలన కు వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగుట కు పేరణ అని అన్నారు. భారత దేశ అభివృద్ధికి సోషలిస్టు సోవియట్ యూనియన్ అందించిన సహకారం మరువలేనిది అన్నారు, కార్మిక కర్షక ఐక్యత ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థ ను ఎదుర్కోవాలి అనే లెనిన్ ఆచరణ భారత శ్రామిక వర్గం ఢిల్లీ రైతు ఉద్యమానికి అందించిన సహకారం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశం లో తిరిగోమన విద్య విధానం అమలు జరుగుతుంది, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ వైరా నియోజకవర్గ అధ్యక్షులు పుప్పాల నాగరాజు, నాయకులు వేమూరి అజయ్ హేమంత్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# మోస పూరిత కేంద్ర పార్టీలను నమ్మకండి

**- జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్**

**మద్నూర్ / ఏప్రిల్ 22(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జహిరాబాద్ బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఉమ్మడి మండలాలో రోడ్ షో నిర్వహించడం జరిగింది. జహిరాబాద్ ఎంపీ అభ్యర్థిగా కెసిఆర్ ఆశీర్వాదం తో గాలి అనిల్ కుమార్ ప్రచార బాధ్యతలు నిర్వహించడం జరుగుతుంది. రోడ్ షోలో ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్ , బీజేపీ కేంద్ర పార్టీలను నమ్మకుండా బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన కెసిఆర్ పార్టీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెల్పించాలని కోరారు. గత 10 సంవత్సరాల కాలంలో ఇప్పుడు నిలబడినటువంటి బీజేపీ పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ పట్టించుకోకపోవడం తో జహిరాబాద్ సెగ్మెంట్ ఎక్కడ పడ్డ గొంగడి అక్కడ ఉన్నటుగా ఉన్నదని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గం ప్రజలకు మాజీ ఎంపీ బిబి పాటిల్ కేంద్ర విద్యాలయం తెస్తా అని ఇప్పటివరకు కేంద్ర ఉద్యాలయం తీసుకోరాలేదని తెలిపారు. స్వంత మండలం మద్నూర్ కు ఒక కేంద్ర విద్యాలయం ప్రారంభించకపోవడం అయన వ్యక్తిత్వనికి నిదర్శనం అని తెలిపారు. కేవలం రాజకీయ లబ్ధికొరకు 10 సంవత్సరాలు అభివృద్ధి పర్చకుండా వ్యాపారం పై దృష్టి పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర సరిహద్దు జుక్కల్ నియోజక వర్గం ప్రజల యొక్క పిల్లలు కేంద్ర సిలబస్ పాఠ్య పుస్తకా జ్ఞాన లబ్దిలబించకుండా అడ్డుకోవడం జరిగిన విషయం స్పష్టంగా ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ యొక్క మాటలను నమ్మకుండా ప్రజా సేవా కోసం బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థిగా ఉన్నటువంటి నేను గాలి అనిల్ కుమార్ కు అన్ని వర్గాల ప్రజల యొక్క ఆశీర్వాదం తో ఢిల్లీలోని పార్లమెంట్ భవనానికి సాగ పంపి జహిరాబాద్ ప్రజల యొక్క సమస్యలు, నిధులు, అభివృద్ధి పనులు కంఠముక్తం తో పార్లమెంట్ సాక్షిగా మీ గొంతును సభ ద్వారా వ్యక్త పర్చడం జరుగుతుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మోసపూరిత వాగ్దానలను ఎవరు కూడా నమ్మకుండా గాలి అనిల్ కుమార్ గెలుపు కొరకు కృషి చేయాలనీ రోడ్ షో ద్వారా ఓటర్లను అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి. ఆర్. ఎస్. పార్టీ ఉమ్మడి మండలాల ప్రజలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు తథ్యం





**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),ఏప్రిల్ 22, అక్షరం న్యూస్:** పార్లిమెంట్ ఎన్నికల ప్రచారం లో బాగంగా సోమవారం రోజు ఎమ్మెల్యే విజయ రమణారావు ఎలిగేడు, జూలపల్లి, మండలాలల్లో ప్రచార సభల్లో పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం అహర్నిశలు పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.అనంతరం పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణ ను ఎలిగేడు, జూలపల్లి మండల నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ పార్లిమెంట్ అభ్యర్థిగా పరిచయం చేశారు.వంశీకృష్ణ గెలువు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు అంకిత భావం తో శ్రమించాలని కోరారు. అసెంబ్లి ఎన్నికల సమయంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ,పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో ప్రతి గ్రామానికి ప్రతి గడపకు తాను వెళ్ళినప్పుడు ప్రజల కష్టాలు ప్రత్యక్షంగా చూశానని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీ పథకాల గురించి వివరించడం జరిగిందనీ, గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల కష్టంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందనీ ,తాను కూడా తాను ఎమ్మెల్యేగా, గెలిచానని, తెలిపారు.తన జీవితం ప్రజా సేవకు అంకితం చేయడానికే ఉందని, ఎల్లప్పుడూ ప్రజల కోసం,వారీ సేవ కోసం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 న్యాయ గ్యారంటీలను ప్రజలకు వివరిస్తున్నమని, అన్నారు. అధికారం లో ఉండగా ప్రజల కష్టాలు పట్టించుకోని కొప్పుల ఈశ్వర్ ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతున్నారని, ప్రశ్నించారు. దీక్షల పేరు తో ప్రజలను మోసం చేయలేరని, ప్రజలు కాంగ్రెస్ పక్షాన ఉన్నారని, భారి మెజారిటీ తోగడ్డం వంశీ కృష్ణ గెలుపు ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమం లో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ స్థానానికి త్రిముఖం







- కాంగ్రెస్ నుండి "గడ్డం" వారసుడు వంశీకృష్ణ
- బీఆర్ఎస్ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- గోమాసే శ్రీనివాస్ కే బిజెపి టికెట్..!
- ఉత్కంఠకు తెర దించిన బిజెపి అధిష్టానం

**అక్షరం ప్రతినిధి పెద్దపల్లి:** పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నుండి గడ్డం వెంకటస్వామి కాక తనయుడు డాక్టర్ వివేక్ తనయుడు గడ్డం వంశీకృష్ణ పోటీ చేస్తుండగా భారత రాష్ట్ర సమితి తరపున సింగరేణి కార్మికుడు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బరిలో ఉన్నారు. ఇక భారతీయ జనతా పార్టీ నుండి గోమాస శ్రీనివాస్ కె టికెట్టు కేటాయిస్తున్నట్టు సోమవారం అధిష్టానం నుంచి క్లారిటీ లభించింది. దీంతో భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిత్వంపై నెలకొని ఉన్న ఉత్కంఠకు తెరపడింది. ఒక దశలో భారత రాష్ట్ర సమితి నుండి గెలుపొందిన ప్రస్తుత ఎంపీ వెంకటేష్ నేతకానికి టికెట్ కేటాయించే యోచనలో భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఉన్నట్టు ప్రచారం జరిగింది.అయితే పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా బిజెపి పార్టీ శ్రీనివాసు పేరును మొదట ప్రకటించింది. అయితే ప్రచారం విషయంలో శ్రీనివాస్ వెనుకంజులో ఉన్నట్టు సర్వేలు వెల్లడించడంతో అభ్యర్థి మార్పు అంశం తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ టికెట్ కేటాయించే అంశాన్ని పరిశీలించింది. బి ఆర్ ఎస్ వీడి ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరారు. ఆ పార్టీ నుండి మళ్లీ బిజెపిలో చేర్పించుకొని టికెట్ ఇస్తే పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని అధిష్టానం తన నిర్ణయాన్ని మార్చుకున్నట్టు తెలుస్తుంది.

**వారసత్వం అండ.. అధికార బలం: విజయ అవకాశాలపై గడ్డం వంశీ ధీమా**

పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. గత సార్వత్రిక ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరూ బరిలో నిలిచిన సూనాయాసంగా విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. ఈ పార్లమెంట్ నియోజకవర్గ నుండి గడ్డం వెంకట్ స్వామి పలుమార్లు ఎంపిగా గెలుపొందడం కాకుండా కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. అలాగే కాకా కుమారుడు వివేకానంద కూడా ఒకసారి విజయం సాధించారు. ఈ నేపథ్యంలో గడ్డం కుటుంబానికి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో మంచి అనుబంధం ఉంది. అలాగే పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో చెన్నూరు శాసనసభ్యులుగా గడ్డం వంశీ తండ్రి వివేక్ బెల్లంపల్లి శాసనసభ్యులుగా పెద్దనాన్న గడ్డం వినోద్ ఉన్నారు. పార్లమెంటు పరిధిలో గతంలో చేసిన అభివృద్ధి పనులు సామాజిక సేవా కార్యక్రమాలను వివరిస్తూ గడ్డం వంశీకృష్ణ తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇప్పటికే నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్న వంశీ కాంగ్రెస్ మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు.

అయితే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరూ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేలు ఉండగా అదే కుటుంబం నుంచి మరొకరికి ఎంపిక అవకాశం కల్పించడం పట్ల పార్టీలో కొంత వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. అలాగే గడ్డం వంశీకి రాజకీయ అనుభవం లేకపోయినప్పటికీ ఎంపిక బరిలో నిలవడం పట్ల పలువురు విభేదిస్తున్నారు. ఇటీవల కాలంలో స్థానికత అంశంపై చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ గడ్డం కుటుంబానికి పార్టీ ఎంపీ టికెట్ కేటాయించడం కూడా కొంతమందికి రుచించడం లేదు. అది గాక కాంగ్రెస్ పార్టీపై ముఖ్యంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి అంశంపై మాదిగ సామాజిక వర్గం గుర్రుగా ఉంది. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ స్థానాన్ని మాదిగలకు కేటాయించాలని మాదిగ కుల సంఘాలు డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకి మాదిగల మద్దతు ఉండదని కూడా ప్రకటించారు.

మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం కుటుంబం ఎప్పుడు కూడా మాలల ప్రతినిధులుగా వ్యవహరించలేదని అపవాది ఉంది. దీంతో మాల సామాజిక వర్గానికి చెందిన వారు కూడా వంశీకి మద్దతుగా నిల్వపోవచ్చని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

ఈ నేపథ్యంలో పలు ప్రతికూల అంశాలు వంశీ విజయ అవకాశాలను దెబ్బతీసే అవకాశాలు ఉన్నాయి.

**సింగరేణితో అనుబంధం... మాలలతో బంధం: ప్రచారంలో ముందున్న కొప్పుల ఈశ్వర్**

గోదావరిఖనిలో సింగరేణి కార్మికునిగా పనిచేసి రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగిన కొప్పుల ఈశ్వర్ కు సింగరేణి తో పాటు పెద్దపల్లి జిల్లాతో విడదీయరాని అనుబంధం ఉంది. మేడారం అసెంబ్లీ నియోజకవర్గం నుండి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కొప్పుల ఈశ్వర్ ఆ తర్వాత ధర్మపురి నియోజకవర్గానికి వెళ్లారు. పలుమార్లు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్పుగా, మంత్రిగా పనిచేశారు.సింగరేణి ప్రాంతంలో సుపరిచితుడుగా పేరు ఉన్న కొప్పుల ఈశ్వర్ కార్మికులతో విడదీయరాని అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు. పెద్దపల్లి నియోజకవర్గ వాస్తవ్యుడు కావడంతో పాటు ధర్మపురి ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలుపొందారు. దీంతో సింగరేణి ప్రాంతమైన రామగుండం మంచిర్యాల బెల్లంపల్లి చెన్నూరుతో పాటు పెద్దపల్లి ధర్మపురి మంథని నియోజకవర్గం ప్రజలతో చక్కటి అనుబంధం ఉంది. దీనికి తోడు మాల సామాజిక వర్గానికి చెందినవారు తనకి అండగా నిలుస్తారని ఆయన భావిస్తున్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన కొప్పుల ఈశ్వర్ తమ సామాజిక వర్గం అభ్యున్నతి కోసం పనిచేస్తూ వచ్చారు. తమకున్న పరిచయాలతో పార్టీ అండదండలతో కొప్పుల ఈశ్వర్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. పెద్దపల్లి పార్లమెంటులో ఇప్పుడున్న పరిస్థితులలో తనకి విజయం వరిస్తుందని ఆయన ధీమాగా ఉన్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీలో టిఆర్ఎస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోవడం, దీనికి తోడు పార్టీ బలహీన పడడం కొప్పుల ఈశ్వర్ విజయవకాశాలపై ప్రభావం చూపుతుంది. ఇక ప్రత్యర్థులు ధన బలం కలిగి ఉండడం కొప్పులకు ఇబ్బందికరమైన పరిణామం.

ఈ ప్రాంతంలో సీనియర్ నాయకుడు కావడంతో పాటు అందరితో కలుపుగోలుగా ఉండే కొప్పుల ఈశ్వర్ పట్ల ప్రజలు సానుభూతి వ్యక్తం అవుతుంది. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల పనితీరు పట్ల ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తుంది. ఇవన్నీ కొప్పులకు అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయి. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పార్లమెంటు పరిధిలో ఎన్నికల ప్రచారం తర్వాత కొప్పుల గ్రాఫ్ మరింత మెరుగు పడనుంది.

**నమో నినాదమే గోమాసే ప్రచారస్త్రం: మాదిగల మద్దతు.. నేతకానిల అండ..**

మంథని నియోజకవర్గం పరిధిలోని కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన గోమాసే శ్రీనివాస్ వ్యాపార రంగంలో మహారాష్ట్రలో స్థిరపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సమితి తరపున పెద్దపల్లి ఎంపీగా పోటీచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయాలని భావించినప్పటికీ ఆయనకు పరిస్థితులు అనుకూలంగా లేవు. ఈ నేపథ్యంలో ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరి ఎంపీ అభ్యర్థిగా టికెట్ సంపాదించుకున్నారు.

ఇక భారతీయ జనతా పార్టీ నుండి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న శ్రీనివాస్ కేవలం రాజకీయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నినాదం పై ఆధారపడాల్సి ఉంది. అలాగే నేతకాని సామాజిక వర్గానికి చెందిన వారు కూడా పార్లమెంట్ పరిధిలో రెండు లక్షల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. వారి మద్దతు తనకే ఉంటుందని ఆయన భావిస్తున్నారు.

దీనికి తోడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాదిగల మద్దతు బిజెపి అభ్యర్థి శ్రీనివాస్ కే ఉంటుందని సోమవారం పెద్దపల్లిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నినాదంతో బలమైన మాదిగ సామాజిక వర్గం అండ తమ నేతకాని సామాజిక వర్గం మద్దతు విజయం సాధిస్తానని శ్రీనివాస్ ధీమాతో ఉన్నారు.

బిజెపి టికెట్ పై సోమవారం వరకు కూడా సందిగ్ధత నెలకొనడంతో శ్రీనివాస్ ప్రచారంలో వెనుకంజలో ఉన్నారు. పెద్దపల్లి వాస్తవ్యుడు అయినప్పటికీ కేవలం ఎన్నికల ముందు వచ్చి ఆ తర్వాత కనిపించకుండా పోవడం వల్ల ఈ ప్రాంతంలో ఆయనకు నేరుగా సంబంధాలు లేకుండా ఉన్నాయి.ం

పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో బిజెపి ఒక్క స్థానం కూడా గెలుచుకోలేదు. అలాగే మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడం వల్ల పార్లమెంట్ పరిధిలో బిజెపి పార్టీ మొదట నుండి బలహీనంగానే ఉంది. ఈ నేపథ్యంలో శ్రీనివాస్ తన గెలుపు కోసం తీవ్రంగా కష్టపడాల్సి ఉంటుంది. ఎన్నో ప్రతికూల అంశాలు ఉన్న పెద్దపల్లి పార్లమెంటులో శ్రీనివాస్ విజయ అవకాశాలపై ప్రభావం చూపుతుంది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సంఘమేశ్వర్ కాలనీ యువ నాయకులు



**మద్నూర్ / ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్ – కామారెడ్డి ):** బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ కాలనీ కి చెందిన పలువురు బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని మైనారిటీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు మెంబర్ అక్బర్ తెలిపారు. సోమవారం రోజున బాన్సువాడ నియోజక వర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, మాజీ మంత్రి ప్రస్తుత బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు, యువకులు యునుస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. యునుస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇచ్చినటువంటి హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంద రోజులలో అమలు చేసి ప్రజలకు సంక్షేమ పాలన అందించడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలకు నిత్యం అవసరమగు వంట కొరకు సబ్సిడీ ద్వారా ఒక సిలండర్ కేవలం 500 వందల రూపాయలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇల్లు ప్రకాశంగా వెలుగు తో ప్రజల యొక్క జీవితాలు వెలుగు నిండాలని ప్రతి నెల 200 వందల యూనిట్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కొరకు ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్య సేవాలు, నిరోద్యోగ యువత కొరకు మెగా డియస్సి ద్వారా 6 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేసి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఇల్లు లేని నీరు పేదలకు 5 లక్షల ఆర్థిక సహాకారం తో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి సహాకారం, రైతులకు పంటలు సాగు కొరకు రైతు బందు, విద్య, వైద్యం పై ప్రత్యక దృష్టి వహించి నాణ్యమైన విద్య, వైద్యం రాష్ట్ర ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, బాన్సువాడ నియోజక వర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు బాన్సువాడ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఏర్పడే విధంగా స్వచ్చందంగా ఇతర పార్టీల నుండి యువ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరుగుతుందని తెలిపారు. రాబోయే జహిరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు కొరకు యువత ఒక సైనికులుగా ముందుగా ఉండి భారీ మెజారిటీ తో గెల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ అక్బర్, యునుస్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట కోత ప్రయోగం



**- శ్రీనివాస్ రెడ్డి అనే రైతు సాగు చేస్తున్న వరిని పరిశీలన..**

**ఖమ్మం తల్లాడ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** ఖమ్మం: వరి పంట కోత ప్రయోగం ద్వారా దిగుబడి అంచనా వేసి ప్రణాళికను సిద్ధం చేయుట కోసం హైదరాబాద్ డైరెక్టర్ ఏట్ ఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ అధికారుల బృందం సోమవార%శీ% ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గౌరారం గ్రామంలో పర్యటించింది. శ్రీనివాస రెడ్డి అనే రైతు సాగు చేస్తున్న వరి పంట పొలాన్ని పరిశీలించి 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో వరి పంటను కోసి ప్రయోగం నిర్వహించారు. ఈ ప్రయోగంలో 9.760 కిలోల పంట దిగుబడి వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో అర్థ గణాంక శాఖ అధికారులు రామభద్రం, ఉపగణాంక అధికారి కే వెంకట్రావు, గణాంక అధికారి కె. వెంకటేశ్వర్లు , ఉపగణాంక అధికారి శ్రీకాంత్ ,మండల గణాంక అధికారి రఘు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి

**- మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి**



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 22 :** ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి, నిరంతరం పుస్తక పఠనంతో పాటు ప్రపంచంలో జరిగేవిషయాన్ని అన్వేషిస్తూ విద్యార్థులకు వివరిస్తూ, తిర్చిదిద్దడంలో నిరంతర శ్రామికుడిలా పనిచేసే ఉపాధ్యాయుడని మండల నోడల్ అధికారి రఘునందన్ రెడ్డి అన్నారు మండలంలోని దాసన్న గూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి మే మాసంలో పదవి విరమణ చేయబోయే లోకుంట్లశంకరయ్య కు ముందస్తుగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినయశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నోడల్ అధికారి రఘునందన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిరంతర కృషివలుడై సమాజానికి పాఠశాలకు వారధిగా ఉంటూ కార్యోన్ముఖులను చేయడానికి తాను పడే తపన ఇంతకాదని వారుకోనియడారు, లోకుంట్ల.శంకరయ్య తన పదవి విరమణనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో గడపాలని ఆశిస్తున్నట్లు వారు ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి, మండల అధ్యక్షుడు నాగరాజం, టి టి యు జనగాం జిల్లా అధ్యక్షుడు భారతి రవీందర్, ప్రధానకార్యదర్శి సమ్మయ్య పి ఆర్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాకయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్తిరెడ్డి శంకరయ్య సీఆర్పీలు రమేష్ శ్రీనివాస్ సెక్రటరీ సంతోష్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ పంటలకు మద్దతు ధర తీసుకువస్తాం

**ఖమ్మం మార్కెట్ యార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్):** రైతులు పండించిన ప్రతీ పంటకు మద్ధతు ధర ఇవ్వటానికి చట్టం తీసుకురావాలని తాను పార్లమెంటులో డిమాండ్ చేశానని సిట్టింగ్ ఎంపీ అయిన నామ నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని రైతులకు మద్దతు ధర ఇవ్వాలని పార్లమెంటులో పోరాడానని రైతులకు నామ వివరించారు. "చట్టాలుంటే రైతులకు మద్ధతు ధరపై హక్కు ఉంటుంది. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయకుండా కేంద్రం మొండివైఖరి అవలంభించడం వల్ల రైతులకు తీరని నష్టం జరుగుతుందని నామ చెప్పారు.

**కాంగ్రెస్ కరవు తీసుకువచ్చింది...**

కాంగ్రెస్ తెచ్చిన కరవు వల్ల పంటలు దెబ్బతిన్నాయని రైతులు తీవ్రంగా నష్టపోయారని నామ నాగేశ్వరరావు చెప్పారు. రైతు సమస్యలు పరిష్కరించాలంటే బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో ఉండాలని అన్నారు. "రైతుల సమస్యలపై బీజేపీ, కాంగ్రెస్ ఏమీ మాట్లాడరు, వడ్లు కొనాలని మాట్లాడాలని మేం డిమాండ్ చేశాం. బీఆర్ఎస్ ఎంపీలను గెలిపిస్తే తెలంగాణ రైతుల గొంతుక వినిపిస్తాం, రైతుబంధు ఫ్రీ కరెంటు, తెలంగాణ రైతు బిడ్డకు రైతుకు అండగా ఉంటాం. మద్ధతుధరకు చట్టబద్ధత తీసుకువస్తాం"అని నామ నాగేశ్వరరావు వివరించారు.

**మీరే రావాలి అన్న రైతులు**

కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని పలువురు రైతులు చెప్పారు. కేసీఆర్ హయాంలో ఎండాకాలంలో సాగు నీరు అందిందని, రైతుబంధు ఆగలేదని రైతులు పేర్కొన్నారు.అందుకే రైతుల సంక్షేమం కోసం ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో మీరే రావాలి అని రైతులు ముక్తకంఠంతో చెప్పారు.

**రైతులతో మాట్లాడిన నామ**

పెట్టుబడి ఎంత అయిందని, గిట్టుబాటు ధర వస్తుందా అని నామ రైతులను ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రావడం లేదు. మేమే నష్టపోతున్నాం 300రూపాయల కూలీ అయిందని రైతులు ఆవేదనగా చెప్పారు. వైరస్ వల్ల దిగుబడి తగ్గింది. రవాణ ఖర్చుల భారం పడుతోందని రైతులు నామకు చెప్పారు. తాము మార్కెట్ అభివృద్ధి చేసి రైతులకు, హమాలీలకు సౌకర్యాలు కల్పించామని నామ గుర్తు చేశారు.

**రైతుల కష్టాలు విన్నాను...**

మిర్చికి ఖమ్మం నంబర్ వన్ మార్కెట్ అని తాను రైతుల బాధలు విన్నానని నామ చెప్పారు. పెట్టుబడి పెరిగిందని, మద్దతు రేటు రాలేదని, పురుగుమందుల ధరలు పెరిగాయని రైతులు చెప్పారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామని నామ చెప్పారు. "వరి చాలా దిక్కులా దెబ్బతింది, నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశాం, రైతుబంధు ఇవ్వలేదు, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేయలేదు, హామీల హామీలు ఇచ్చి ఓట్ల కోసం మోసపుచ్చారు." అని నామ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, మాటేటి నాగేశ్వరరావు, చిన్ని కృష్ణారావు, సతీష్, నరేష్, మెంతుల శ్రీశైలం, కోలేటి నవీన్, గునుగుంట్ల వాసు, తాళ్లూరి శ్రీనివాస్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609